APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | మంగళవారం | 23 డిసెంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 106 | పేజీలు : 12 | వెల : 5/-



## జనవరి 13 నుంచి కైట్ ఫెస్టివల్

2 లో..



# స్ట్రీట్ రౌడీలా రేవంత్‌రెడ్డి..

- ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు
- హామీలపై మాయ మాటలు చెబితే ఎలా
- ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి..

మిగతా 2వ పేజీలో..

# సీఎం సారూ..ఇదేంది!

- మరో వివాదంలో సీఎం రేవంత్
- ద్రౌపది ముర్ము ముందు కాలు పైన కాలు వేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్రపతి ద్రౌపది ముందు సీఎం ఇలా కూర్చోవడం దారుణం
- ఫోటోలు వైరల్ చేసి ఒక ఆట ఆడుకుంటున్న సోషల్ మీడియా

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో వివాదంలో ఇరుక్కున్నారు. ఈ మధ్యకాలంలో హిందువులు అలాగే క్రైస్తవ మతాలపై హాట్ కామెంట్స్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈవెంట్ లో అడ్డంగా దొరికినట్లు గులాబీ పార్టీ సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ చేస్తున్నారు. నినిగిరిజన మహిళ అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముందు కాలు పైన కాలు వేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు వైరల్ చేసి ఒక ఆట ఆడుకుంటోంది సోషల్ మీడియా. నినిమహిళలను కించపరచడమే కాకుండా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముందు ఇలా కూర్చోవడం ఏంటంటూ? నిలదీస్తోంది. తాజాగా హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం జరిగింది. ఈ ఈవెంట్ లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రివర్గం మొత్తం ఈవెంట్లో సందడి చేసింది. రాష్ట్రపతి వచ్చిన నేపథ్యంలో తేనేటి విందు ఏర్పాటు చేశారు. నినితెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వంటకాలు పెట్టడం జరిగింది. అయితే ఇక్కడే రేవంత్ రెడ్డి చేసిన చిన్న తప్పిదం



గులాబీ పార్టీకి ఆయుధంగా మారింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పక్కనే సీఎం రేవంత్ రెడ్డి కూర్చున్నారు. అయితే ఆయన మర్చిపోయి ఒక్కసారి కాలు పైన కాలు వేసుకుని కూర్చున్నారు. సాధారణంగా ఎవరైనా చాలా సేపు

మిగతా 2వ పేజీలో..



## గాదె ఇన్నయ్య దేశ భద్రతకు ముప్పు

- రెచ్చగొట్టే ప్రసంగాలతో మావో ఐడియాలజీ ప్రచారం
- గాదె ఇన్నయ్యపై రిమాండ్ రిపోర్టు

2 లో..



## తల్లీకొడుక్కు తాఖీదులు!

- నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ సవాల్
- ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్
- సోనియా, రాహుల్‌కు నోటీసులు..
- మార్చి12కు విచారణ వాయిదా

2 లో..



## విభజనపై ఏమనలేం!

- జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన
- జోక్యం చేసుకోలేమన్న తెలంగాణ హైకోర్టు

2 లో..

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

- మంత్రులను ప్రత్యేకంగా అభినందనలు
- జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాల్సిందే
- కెసిఆర్ అసత్యప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి.
- మంత్రులతో సమీక్షలో సిఎం రేవంత్

**హైదరాబాద్- నీలగిరివార్త:**

పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకుపోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిందామని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని

మిగతా 2వ పేజీలో..



# రాష్ట్రపతి రిటర్న్!

- ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది
- తిరిగి విమానంలో ఢిల్లీకి పయనం
- హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం రేవంత్

**హైదరాబాద్-నీలగిరివార్త :**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయి



ర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,

మిగతా 2వ పేజీలో..

# గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

- అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు ఇమేజ్
- సమ్మిట్ ద్వారా 5లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు
- ఎంఓయూలపై కెసిఆర్ చులకనగా మాట్లాడితే ఎలా
- మీ హయాంలో ఎంవోయూలపై పెట్టుబడులే లేవు
- కెసిఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ వేదికగా జరిగిన గ్లోబల్ సమ్మిట్ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను పెంచిందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ఇప్పుడు తెలంగాణ వైపు ఆసక్తిగా చూస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సమ్మిట్ విజయంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం కేసీఆర్‌కు ఇష్టం లేనట్లు ఆయన మాటలు ఉన్నాయని మంత్రి మండిపడ్డారు. ఈ సమ్మిట్ ద్వారా 5 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులకు సంబంధించి ఎంఓయూలు జరిగాయని, వీటిని కేసీఆర్ చాలా తేలికగా మాట్లాడటం తగదని శ్రీధర్ బాబు అన్నారు. 'కేసీఆర్ హయాంలోనూ అనేక ఒప్పందాలు జరిగాయి, కానీ అన్నీ కార్యరూపం దాల్చలేదు. మేము వాటి గురించి ఎప్పుడూ రచ్చ చేయలేదు. ఇప్పుడు మేము కుదుర్చుకున్న ప్రతి ఒప్పందాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు



పక్కాగా ఫాలో-అప్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా 1.40 లక్షల మందికి ప్రత్యక్షంగా, మరో 2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ పంచాయితీలు

# మన దేశానికి ఆదర్శం

- ఆ ఘనత తొలి సిఎం కెసిఆర్‌దే
- నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం
- కార్యక్రమంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్య

**సూర్యాపేట- నీలగిరివార్త:**

తెలంగాణ గ్రామపంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆ ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. గత ఉమ్మడి పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గ్రామాలు.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని గ్రామాల రూపురేఖలు మార్చుకున్నామని గుర్తుచేశారు. సూర్యాపేట నియోజకవర్గం లోని ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం వేడుకకు జగదీశ్‌రెడ్డి



హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను సత్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పదేండ్లు ఎనలేని అభివృద్ధి సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే అభివృద్ధి చెందిన గ్రామాల్లో

మిగతా 2వ పేజీలో..

# కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

- మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి
- రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?
- పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు
- ఇవన్నీ చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి
- పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన
- కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శలు

**పెద్దపల్లి- నీలగిరివార్త :**

కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ.లక్షలకోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం

మిగతా 2వ పేజీలో..



# బెల్టు షాపుల బెల్ట్ తీయండి

- ఆదాయం కాదు..ప్రజల ఆరోగ్యం ముఖ్యం
- అధికారులతో సిఎం చంద్రబాబు

**అమరావతి- నీలగిరివార్త :**

లిక్కర్ ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, బెల్టు షాపుల ఊసే లేకుండా చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బెల్టు షాపులపై చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఆదాయం కాదని.. ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని వ్యాఖ్యానించారు. లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున:పరిశీలన చేయాలని అధికారులను



ఆదేశించారు. ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని స్పష్టం చేశారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు.. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏపీ బీసీ సంక్షేమ

మిగతా 2వ పేజీలో..

## రెచ్చగొట్టే ప్రసంగాలతో మావో ఐడియాలజీ ప్రచారం

**గాదె ఇన్నయ్యపై రిమాండ్ రిపోర్టు**



**హైదరాబాద్- నీలగిరివార్త :** మాజీ మావోయిస్ట్, సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యపై నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఎన్ఐఏ అధికారులు తాజాగా ఆయనను అరెస్ట్ చేశారు. ఇన్నయ్య రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు బయటపడ్డాయి. రిమాండ్ రిపోర్టులో ఏముందంటే.. 'అక్టోబర్ 18వ దేశ భద్రతకు హాని కలిగించేలా గాదే ఇన్నయ్య వ్యాఖ్యలు చేశాడు. వికల్ప్ అంత్యక్రియల సందర్భంగా ఇన్నయ్య తీవ్ర వాఖ్యలు చేశాడు. వికల్ప్ అంత్యక్రియలకు 200 మంది హాజరయ్యారు. అంత్యక్రియల వద్ద అమరుల బంధుమిత్రుల సంఘం పేరుతో బహిరంగ సభ ఏర్పాటైంది. ఈ సభలో విద్వేషాలు రెచ్చగొట్టి మావోయిస్టు ఐడియాలజీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని గాదె ఇన్నయ్య పిలుపునిచ్చాడు. దేశంలో కుట్రలు చేసి భద్రతకు హాని కలిగించాలని తీవ్రవాఖ్యలు చేశాడు. దేశంలో అనేక చోట్ల విధ్వంసాలకు పాల్పడాలని కుట్రపన్నాడు. నవంబర్ 24న కేసు నమోదైంది.

## జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన

**జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్ఆర్డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు.

## కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

## బెల్టు షాపుల బెల్ట్ తీయండి

మొదటిపేజీ తరువాయి..

సంఘం అధ్యక్షులు కె. శంకరరావు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసి గవర్నర్ ఆమోదానికి పంపించారని ప్రస్తావించారు. ఏపీలో కూడా బీసీలకు స్థానిక సంస్థల్లో వారి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తి పట్ల సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని శంకరరావు పేర్కొన్నారు.

## తెలంగాణ పంచాయితీలు మన దేశానికి ఆదర్శం

మొదటిపేజీ తరువాయి..

మొదటి పది తెలంగాణ గ్రామాలే ఉన్నాయని.. మొదటి 20 గ్రామాల వారీగా చూసిన 19 స్థానాలను తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయని పేర్కొన్నారు. అంతటి ఘన చరిత్ర కేసీఆర్ పాలనకే సాధ్యమైందని పేర్కొన్నారు. ప్లలె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నామని.. వాటి సంరక్షణకై ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని జగదీశ్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటి సమస్య తీర్చామని, గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠ ధామాలు,రోడ్లు ఇలా గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్ని పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాలు దేశంలోనే మరెక్కడా లేవని.. అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలిచాయని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప.. గ్రామాలను ఐక్యతతో అభివృద్ధి చేసుకుందామని జగదీశ్ రెడ్డి సూచించారు. ఇదే కేసీఆర్ నేర్పిన అభివృద్ధి మంత్రం.. ఈ మార్గంలోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టంచేశారు. అంతా ఐక్యతతో కలిసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని పిలుపునిచ్చారు.

# జనవరి 13 నుంచి కైట్ ఫెస్టివల్

- ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష
- పునరుద్ధరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన



**హైదరాబాద్ - నీలగిరివార్త :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఎ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

# తల్లీకొడుక్కు తాఖీదులు!

- నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ సవాల్
- ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్
- సోనియా, రాహుల్‌కు నోటీసులు..
- మార్చి12కు విచారణ వాయిదా



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఛార్జిషీటుపై ట్రయిల్ కోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను దర్యాప్తు సంస్థ హైకోర్టులో సోమవారంనాడు సవాలు చేసింది. దీంతో కేసులో నిందితులైన కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు పూర్తి చేసిందని, సాక్ష్యాలను సేకరించిందని, కేసులో భాగంగా పలుచోట్ల సోదాలు కూడా జరిపిందని చెప్పారు. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోకుండా దిగువ కోర్టు తప్పు చేసిందని ఆయన వాదించారు. ఈ కేసుపై తదుపరి విచారణను వచ్చే మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు గత మంగళవారంనాడు నిరాకరించింది. చార్జిషీటును తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా, ప్రైవేటు వక్తి సుబ్రమణ్యం స్వామి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా చార్జిషీటును పరిగణనలోకి తీసుకోలేమని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే తప్పుపట్టారు. చట్టం ప్రకారం దీన్ని విచారించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ప్రత్యేక న్యాయమూర్తి గుర్తుచేశారు. అలాంటప్పుడు ఈడీ చార్జిషీటు ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటే అవుతుందని అభిప్రాయపడ్డారు. అయితే ఈ కేసులో ఈడీ దర్యాప్తును కొనసాగించవచ్చని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈడీ ఛార్జిషీట్లులో సోనియగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతో పాటు సుమన్ దూబె, శామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్, సునీల్ భండారి పేర్లు చేర్చింది.

## సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై బిఆర్ఎస్ తీరును ఎండగట్టి,నదీ జలాలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన అసెంబ్లీలో ప్రధానంగా చర్చ జరుగనుందని సమాచారం. అంతేకాదు ఎంపీటీసీ, జడ్జీటీసీ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలి? అనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. అంతేకాదు జిహెచ్ఎంసి ఎన్నిలకపై కూడా అధికార పార్టీ దృష్టి సారించనుంది. అలానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లపై కూడా రేవంత్ సర్కార్ చర్చించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచించనుందని సమాచారం.

## రాష్ట్రపతి రిటర్న్!

మొదటిపేజీ తరువాయి..

మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో ఢిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

## సీఎం సారూ..ఇదేంది!

మొదటిపేజీ తరువాయి..

కూర్చుంటే అలా వ్యవహరిస్తారు. కానీ ఈ అంశాన్ని గులాబీ పార్టీ వివాదంగా మార్చి రచ్చ చేస్తోంది. గిరిజన మహిళ అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇలా కూర్చోవడం దారుణం అంటూ ఫైర్ అవుతోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి రచ్చ చేస్తోంది.

# గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

మొదటిపేజీ తరువాయి..



చేశారు. హైదరాబాద్ త్వరలోనే ప్రపంచానికే 'జీసీసీ క్యాపిటల్' కాబోతోందని మంత్రి ప్రకటించారు. గడిచిన ఏడాది కాలంలోనే 75 అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను రాష్ట్రానికి తీసుకువచ్చామని వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, వ్యాక్సిన్ తయారీ రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ప్రపంచానికి అవసరమైన మూడు వంతుల వ్యాక్సిన్లు ఇక్కడి నుంచే ఎగుమతి అవుతున్నాయని గుర్తుచేశారు. వ్యాపార సంస్కరణల అమలులో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ అవార్డు అందుకోవడం మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ బీఆర్ఎస్ పేటెంట్ అని చెప్పుకోవడంపై మంత్రి స్పందిస్తూ.. రక్షణ రంగంలో అలాగే ఐటీ , మ్యానిఫ్యాక్చరింగ్ రంగాలకు పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయే. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పనులు అసంపూర్తిగా ఉంటే, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సందర్శించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించారు. పీఎం మిత్ర పథకం కింద కేంద్రం నుండి 30 కోట్ల నిధులు తెచ్చింది మేమని వివరించారు. బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. మీరు హైప్ లో ఉన్నారు.. మేము ప్రజల్లో హోప్ క్రియేట్ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న 'గేట్ పాస్' కల్చర్‌ను రద్దు చేశామని, అందరినీ కలుపుకుని పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. కేవలం పరిశ్రమలు తేవడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి దక్కేలా ఐటీఐ లను ఏటీసీ లుగా మార్చామని మంత్రి తెలిపారు. ఎంఎస్ఎంఈల కోసం కొత్త పాలసీని తీసుకువచ్చామని, పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని నింపుతూ కక్షసాధింపులు లేని పాలనను అందిస్తున్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో మరిన్ని భారీ పెట్టుబడులను ఆకర్షించి తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# స్టేట్ రౌడీలా రేవంత్‌రెడ్డి..

మొదటిపేజీ తరువాయి..



ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుందంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీట్ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము పార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాల గురించి, హైదరాబాద్ శ్రేయస్సు గురించి మాట్లాడితే.. రేవంత్ రెడ్డి అంతా సొల్లు మాట్లాడారని విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో ఆర్థిక అరాచకత్వం సాగింది' అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలపై కూడా మాజీ మంత్రి మండిపడ్డారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో నువ్వు ఆహ్వానించిన ప్రముఖులే తెలంగాణ ఆర్థిక ప్రగతిని కొనియాడారని హరీశ్‌రావు గుర్తుచేశారు. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ఆర్బీఐ గవర్నర్ సుబ్బారావు మాట్లాడిన మాటలను రేవంత్ రెడ్డి ఒకసారి వీడియో పెట్టుకుని చూడాలని సూచించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ అద్భుతమైన ఆర్థిక ప్రగతిని సాధించిందని, మూడు రెట్ల జీఎస్‌డీపీని సాధించిందని, మూడు రెట్ల తలసరి ఆదాయం పెరిగిందని వారు కేసీఆర్ పాలనను మెచ్చుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఎమ్మెల్యేను కొంటూ రూ.50 లక్షలతో పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని అన్నారు. రూ.50 కోట్లకు రేవంత్ పీసీసీ పదవి కొనుకున్నాడని కోమటిరెడ్డి వెంకటరెడ్డే చెప్పారని గుర్తుచేశారు. రేవంత్‌కు ఒక స్టాండ్, సిద్ధాంతం, పద్ధతి లేదన్నారు. ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేసిందే కేసీఆర్ అని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఇప్పుడైనా ప్రిపేర్ అయ్యి ప్రెస్‌మీట్స్ నిర్వహించాలని ఎద్దేవా చేశారు. నీళ్ళ మంత్రి ఉత్తమ్‌కు సగం సగం నాలెడ్జ్ మాత్రమే ఉందంటూ మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్ చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
మంగళవారం
23.12.2025

# సీనియర్ జర్నలిస్ట్ కస్బా - శంకరరావుకు అస్వస్థత

**- ఒమేగాహాస్పటల్లోచికిత్సపొందుతున్నశంకరరావు**

(పటాన్ చెర్వు ప్రతినిధి) నీలగిరివార్త



సీనియర్ జర్నలిస్ట్ కస్బాశంకరరావుకు గుండె పోటురావడంతో గచ్చిబౌలి లోని ఒమేగా హాస్పటల్లో మెరుగైన చికిత్సకోసంచికిత్స పొందుతున్నారు. రేపు ఓపెన్ హార్ట్ సర్జరీ (బైపాస్ సర్జరీ) చేస్తున్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలియ జేసాయి.

## పలు సమస్యలపై ఎంపీ ఈటల రాజేందర్ కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ రావుల శేషగిరి గిరి

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దేవేందర్ నగర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసి సమస్యలపై వినతిపత్రం ను జేఏసీ నాయకులు అందజేశారు.అలాగే నవాబ్ కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను అలాగే వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను అలాగే సాబీర్ నగర్ సమస్యలపై వినతి పత్రాన్ని బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావుల పృద్వి, నవాబ్ భాయ్, పీట్ల మల్లేష్, ఆంజనేయులు, రవికాంత్, మురళీకృష్ణ, హసన్ బాయ్, కృషిద బేగం, శ్రీనివాస్, శివానంద్, విట్టల్, డాన్ శ్రీను, పోలమ్మ, లక్ష్మమ్మ, ప్రసాద్ రెడ్డి, భాస్కర్, గోపాల్ గౌడ్, హనుమంతు నాయక్, నాగభూషణం, మహేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గణపతి, రాజు,శ్రీనివాస్, మధు, అంబదాసు, లక్ష్మణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## అనంతపల్లి సర్పంచ్ పాలకవర్గం నూతన ప్రమాణ స్వీకారం మహోత్సవం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం అనంతపల్లి గ్రామపంచాయతీ నూతన ప్రమాణ స్వీకారం మహోత్సవం జరిగింది గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ రాధా కిషన్ కార్యదర్శి కవిత ఆధ్వర్యంలో నూతన గ్రామ పాలకవర్గకి సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు సర్పంచ్ గా చిలుక బాబు ప్రమాణ స్వీకారం చేయించి ఉపసర్పంచ్ సలేంద్ర సుజాత అనిల్ ను మరియు తదుపరి వార్డ్ సభ్యులు 1వ వార్డ్ స్వర్గం కిరణ్ 2వ వార్డ్ కవ్వంపల్లి కళ్యాణ్ 3 వ వార్డ్ జోగినిపల్లి ప్రవీణ్ 5 వ వార్డ్ కంబాల సతీష్ 6 వ వార్డ్ కంబాల లక్ష్మీ మొగ్గయ్య 7 వ వార్డ్ అయితం లహరి శ్రీనివాస్ 8 వ వార్డ్ ఐతం అంజయ్య ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుక బాబు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్న ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకొని ప్రజలకు పూర్తిస్థాయిలో సహకారం చేస్తానని మాట్లాడారు పాల్గొన్న ప్రజలకు కృతజ్ఞత తెలియజేశారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు మహిళలు యువకులు పాల్గొన్నారు..








## నూతన సర్పంచులకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి శుభాకాంక్షలు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:



ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాల్లో నూతనంగా ఎన్నికై, బాధ్యతలు స్వీకరించిన సర్పంచులకు ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మారెడ్డి రజిత వెంకటరామిరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని మూడు మండలాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆమె వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రజా సమస్యల పరిష్కారానికి సర్పంచులు తమ వంతు కృషి చేయాలని ఆమె సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ప్రజాప్రతినిధికి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# వివాహానికి చట్టబద్ధమైన వయస్సు పెంపు ఆవశ్యకత

**- సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు డా.జితేందర్ రావు సూచన**

**- వివాహ వయస్సుపై చట్టపరమైన పునఃపరిశీలన అత్యవసరం**

**- చట్టం,పరిపక్వత మరియుసామాజిక బాధ్యతలతోజీవితఒప్పందంఅవసరం**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

వివాహం అనేది కేవలం వ్యక్తిగత భావోద్వేగ బంధం మాత్రమే కాదుబీ ఇది చట్టపరంగా గుర్తింపు పొందిన సామాజిక వ్యవస్థ, బాధ్యతలతో కూడిన జీవిత ఒప్పందం. భారతదేశంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు చట్టాలు అమలులో ఉన్నప్పటికీ, తక్కువ వయస్సులో జరిగే వివాహాల కారణంగా అనేక కుటుంబాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. యువ దంపతుల మధ్య పెరుగుతున్న విభేదాలు, కుటుంబ కలహాలు, విడాకులు వివాహ వయస్సుపై చట్టపరమైన పునఃపరిశీలన అత్యవసరమని సూచిస్తున్నాయని సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు డా.జితేందర్ రావు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు ప్రస్తుతం అమలులో ఉన్న బాల్యవివాహాల నిషేధ చట్టం, 2006 ప్రకారం, సెక్షన్ 2 కింద 21 సంవత్సరాలు పూర్తికాని పురుషుడు, సెక్షన్ 2 బి ) కింద 18 సంవత్సరాలు పూర్తికాని మహిళను బాలుడు / బాలిక గా నిర్వచించారు. ఈ చట్టం బాల్యవివాహాలను నిరోధించడానికి ఉద్దేశించబడినప్పటికీ, పురుషులు మహిళలకు వేర్వేరు వయస్సు పరిమితులు ఉండటం వల్ల సామాజికంగా మరియు చట్టపరంగా అసమానతలు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా, సెక్షన్ 3 ప్రకారం ఇలాంటి వివాహాలు స్వయంచాలకం గా చెల్లవు కాకుండా, బాధితుడి అభ్యర్థన మేరకు మాత్రమే రద్దు చేయగలిగేవిగా ఉండటం వల్ల అనేక న్యాయ, మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని జితేందర్ రావు తెలిపారు. 18 నుంచి 21 ఏళ్ల మధ్య వయస్సులో ఉన్న అనేక మంది యువత భావోద్వేగాలకు లోనై, సరైన పరిపక్వత లేకుండానే వివాహ నిర్ణయాలు తీసుకుంటున్నారు. కుటుంబ సభ్యులతో చర్చ లేకుండా, భవిష్యత్ బాధ్యతలపై అవగాహన లేకుండా జరిగే అనేక ప్రేమ వివాహాలు చివరకు అపార్థాలు, ఆర్థిక ఒత్తిళ్లు, కుటుంబ ఘర్షణలకు దారితీస్తున్నాయి. దీని ప్రభావం కేవలం దంపతులకే కాకుండా, రెండు కుటుంబాలపై తీవ్రంగా పడుతోందని ఆయన పేర్కొన్నారు ఈ చట్టం బాధ్యతను కూడా స్పష్టంగా నిర్దేశిస్తుంది. సెక్షన్ 9 ప్రకారం బాల్యవివాహం చేసుకున్న వయోజన పురుషుడికి శిక్ష విధించబడుతుంది. సెక్షన్ 10 ప్రకారం అలాంటి వివాహాలను నిర్వహించిన వ్యక్తులు శిక్షార్హులు. అలాగే సెక్షన్ 11 కింద బాల్యవివాహాన్ని ప్రోత్సహించిన లేదా అనుమతించిన తల్లిదండ్రులు, సంరక్షకులు, ఇతరులు కూడా నేరస్థులుగా పరిగణించబడతారు. అయినప్పటికీ, ఈ నిబంధనల అమలు ఆశించిన స్థాయిలో జరగకపోవడం వల్ల చట్ట ఆత్మ పూర్తిగా అమలుకావడం లేదన్నారు ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బాల్యవివాహాల నిషేధ (సవరణ) బిల్లు, 2021 మహిళల వివాహ వయస్సును 18 నుండి 21 సంవత్సరాలకు పెంచాలని, పురుషులతో సమానంగా చేయాలని సూచిస్తోంది. భావోద్వేగ స్థిరత్వం, ఆర్థిక స్వావలంబన, బాధ్యతాయుత నిర్ణయ సామర్థ్యం సాధారణంగా 21 ఏళ్ల తర్వాతనే బలపడుతాయన్న వాస్తవాన్ని ఈ ప్రతిపాదన ప్రతిబింబిస్తుంది ఆయన పేర్కొన్నారుపురుషులు మహిళలు ఇద్దరికీ వివాహ వయస్సును 21 సంవత్సరాలుగా సమానంగా నిర్ణయించడం ద్వారా లింగ సమానత్వం బలపడుతుంది, తొందర పాటు వివాహాలు తగ్గుతాయి, బాధ్యతాయుత పౌరులు రూపుదిద్దుకుంటారు. యువత విద్య పూర్తి చేసి, జీవన అనుభవం సంపాదించి, వివాహ జీవితం యొక్క నిజమైన అర్థాన్ని గ్రహించేందుకు ఇది తోడ్పడుతుంది. ఇది వ్యక్తిగత స్వే ఛ్చను హరించే చర్య కాదుబీ దీర్ఘకాలిక కుటుంబ శ్రేయస్సును కాపాడే అవసరమైన సామాజిక సంస్కరణ అవసరమని ఆయన తెలిపారు వివాహం అనేది ఆవేశపూరిత నిర్ణయం కాకుండా, పరిపక్వతతో కూడిన స్పష్టమైన ఆలోచన ఫలితంగా ఉండాలి. వివాహ వయస్సు పెంపు దిశగా స్పష్టమైన



చట్టాలు, కఠిన అమలు, సామాజిక అవగాహన ద్వారా మాత్రమే స్థిరమైన కుటుంబ వ్యవస్థను, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం. ఈ లక్ష్య సాధనలో చట్టసభలు, పౌర సమాజం, మీడియా సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ జితేందర్ రావు వివరించారు.

# సర్పంచ్ ప్రమాణస్వీకార మహోత్సవం లో విచిత్ర పరిస్థితి

**- పోటీచేసిన వారిలో ఇద్దరు అభ్యర్థులు గెలిచినట్లుగా**

**ధ్రువీకరణ పత్రాలు- మహబూబాబాద్ జిల్లాలో ఆలస్యం గా**

**వెలుగులోకి వచ్చిన ఘటన**

చెన్నూరిఅన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ సర్పంచ్ ప్రమాణస్వీకారంలో విచిత్ర పరిస్థితిపోటీ చేసిన వారిలో ఇద్దరు గెలిచినట్లుగా ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన అధికారులు. మొదటగా బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి స్వాతి 3 ఓట్ల తేడాతో గెలిచినట్లు ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేత. అరగంట తర్వాత కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి సుజాతను ఒక్క ఓటు తేడాతో విజయం సాధించినట్లు మరోసారి ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేసిన ఆర్వో ప్రమాణ స్వీకారానికి బంధువులను ఆహ్వానించిన ఇద్దరు అభ్యర్థులు. అధికారులకు తలనొప్పిగా మారింది.



## రాజన్న (భీమన్న)సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో ఆలయాల్లో భక్తుల రద్దీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతర ప్రారంభం కావడంతో వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయాలైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం మరియు శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారు ఆలయాల్లో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. ఆదివారం నుంచి సోమవారం రాత్రి వరకు భక్తుల సంఖ్య గణనీయంగా నమోదైంది.భక్తుల సౌకర్యార్థం ఈ రెండు ఆలయాలను 24 గంటల పాటు దర్శనానికి తెరిచి ఉంచినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. జాతర సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవార్లను, స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి గారు ఆలయ ఉద్యోగులకు స్పెషల్ డ్యూటీలు కేటాయించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. దర్శన ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, శాంతి భద్రతలు, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే క్యూలైన్లలో భక్తులకు తాగునీటి సదుపాయం, ఎండ తీవ్రత నుంచి రక్షణగా టెంట్‌ల ఏర్పాటు, భక్తుల రద్దీ నియంత్రణకు తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రూ.100/- శీఘ్ర దర్శనం, రూ.300/- అతి శీఘ్ర దర్శనం కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఈఓ సూచించారు. స్వయంగా ఆలయానికి చేరుకొని ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. సుమారుగా సాయంత్రం 6 గంటల వరకు 56,691 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో తో పాటు ఏఈఓలు జి. శ్రావణ్ కుమార్, జి. అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, విజయ్ కుమార్ వెల్ది సంతోష్, సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ సాయి కుమార్ ఓన్నారం భాస్కర్, పురాణం వంశీమోన శర్మ, ఎస్పీఎఫ్ సిబ్బంది మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు







# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లోజాతీయ మ్యాథమెటిక్స్ డే

## - కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జాతీయ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా, 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందనగర్లో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో, స్కూల్ మేనేజ్మెంట్ వారు నిర్వహించిన కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, కె.యం .ప్రతాప్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,విద్యార్థులు ఏర్పాటుచేసిన గణిత ప్రదర్శనశాలను సందర్శించారు,ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, విద్యార్థులకు నేషనల్ మ్యాథమెటిక్స్ డే శుభాకాంక్షలను తెలియ జేశారు,గొప్ప మ్యాథమెటిషియన్ అయిన శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినం తేదీ డిసెంబర్ 22 సందర్భంగా, నేషనల్ మ్యాథమెటిక్స్ డే ని జరుపుకుం టామ న్నారు.ఆయన చిన్న వయసులోనే మ్యా థ్స్ను అందరికీ అర్థమయ్యేలా తీర్చి దిద్దా రన్నారు. మన భారతదేశంలోనే నంబర్ వన్ మ్యాథమెటిషియన్ అని అన్నారు. మ్యాథమెటిక్స్ గురించి విద్యా ర్థులకు అవగాహన, కల్పించడానికి, ప్రా ముఖ్య తను తెలపడానికి డిసెంబర్ 22న సంబ రాలను జరుపుకుంటామన్నారు. ఈ కార్య క్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ తీగల శ్రీశాంత్, ప్రిన్సిపల్ శ్రీ రామారావు మ్యాథమెటిక్స్ అధ్యాపకురాళు సౌజన్య, నీలవేణి, ప్రత్యూష, శివకుమారి, అధ్యాపకులు పార్వతి, స్వర్ణ, ఫిజికల్ ట్రీనర్ కిరణ్ సాగర్, స్నేహ తదితరులు పాల్గొన్నారు.




## "అక్షర గళం" ప్రజల గళంగా పాత్రికేయరంగంలో మంచి పేరు గడించాలి

### - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

125 - గాజుల రామారం డివిజన్ మహదేవపురంలో సీనియర్ జర్నలిస్ట్ గోలిపల్లి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "అక్షర గళం" టీవీ %డ% దినపత్రిక ప్రధాన కార్యాలయాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ "ప్రజల గళమే అక్షరగళం"గా ఈ సంస్థ అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, హేమలతా సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, మాక్సూద్ అలీ, బోయిని మహేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ - బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ లోని గాగిల్లాపూర్ తండా నివాసులు నాగేష్ మరియు అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కొల్లూర్ మల్లేష్ ముదిరాజ్, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, శ్రీకాంత్ యాదవ్ మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చొరవతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం. ఎమ్మెల్యే కి, ఇంజనీరింగ్ అధికారులకు

### - ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 125 - గాజులరామారం డివిజన్లోని శివపురి కాలనీలో పెండింగ్లో ఉన్న సిసి రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఇంజనీరింగ్ అధికారులను ఇటీవల ఆదేశించగా, నేడు శివపురి కాలనీలో పర్యటించిన అధికారులు సీసీ రోడ్డు కొలతలను తీసుకొని పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ సాయి మాట్లాడుతూ .... బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ రంజాన్, డి.నవీన్ లతో పాటు కాలనీ అధ్యక్షులు బండారి శ్రీధర్ గారు, అడ్డెజర్ల బూర్ల ముకేష్, బూర్ల మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## హైందవ ధర్మ జాగరణ ఆధ్వర్యంలో మల్కారెడ్డి నగర్ లో దీపాల ర్యాలీ

### - దీప్ చంద్ర దాస్ పై జరిగిన అమానుషమైన మాబ్ లించింగ్ హత్యకు తీవ్ర నిరసనగా దీపాల ర్యాలీ.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

హైందవ ధర్మ జాగరణ ఆధ్వర్యంలో, హిందూ యువకుడు దీప్ చంద్ర దాస్ పై జరిగిన అమానుషమైన మాబ్ లించింగ్ హత్యకు తీవ్ర నిరసనగా దీపాల ర్యాలీ (కాండిల్ ర్యాలీ) నిర్వహించబడింది.చిన్న ఫ్యాక్టరీలో పని చేసే నిరపరాధిని చెట్టుకు కట్టి, బ్రతికుండగానే కాల్చి చంపడం అనేది మానవత్వానికే మచ్చ ఇది ఏ మతానికీ, ఏ సమాజానికీ ఆమోదయోగ్యం కాదు.ఈ దుర్మార్గపు ఘటనను హిందవ ధర్మ జాగరణ బృందం తీవ్రంగా ఖండిస్తోంది మరియు హిందూ ఐక్యత, న్యాయం, మానవ విలువల పక్షాన దృఢంగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలోశివానందం, ఓంకార్ రెడ్డి, సుమన్ రెడ్డి, మల్లేశం సర్, సుబ్బి రాం రెడ్డి, గౌరవ మహిళా సభ్యురాలు రేవతి సింగ్ ఠాకూర్, శివరాజ్ మరియు ఇతర హిందూ కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలను వారు తెలియజేశారు.శారీరకంగా గానీ, మానసికంగా గానీ, ప్రత్యక్షంగా లేదా ఆన్లైన్లో గానీ అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ వారు మనస్ఫూర్తిగా ధన్యవాదాలుతెలిపారు.




## మహ్మద్ ఖాజా పటేల్ పిల్లల హాఖికా పంక్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాజా పటేల్ పిల్లల హాఖీకా ఫంక్షన్ సందర్భం గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే , పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ కార్పొరేటర్ లు నార్నె శ్రీనివాస్, ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాధర్ లతో సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కే చౌదరి, వినోద్ చౌదరి, భాషా, తులసి, కమలాకర్ రెడ్డి, నాని, అభి, బొజ్జా రవి, వెంకట్ రావు, మూర్తి, తదితరులు పాల్గొని పిల్లలను ఆశీర్వదించటం జరిగింది .



## అంగరంగ వైభవంగా అబ్దుల్లాపూర్మెట్ నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారం

**అబ్దుల్లాపూర్మెట్ నీలగిరి వార్త (డిసెంబర్ 22):**

అబ్దుల్లాపూర్మెట్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం కొలువు దీరింది. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లచే ఎంపీడీవో శ్రీవాణి దైవసాక్షిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వారు తమ బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల మరియు వీధి దీపాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాను" అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంతటి సుష్మ అశోక్ గౌడ్ , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు వివిధ పార్టీల నాయకులు పాల్గొని సర్పంచ్కు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రమాణ స్వీకారాన్ని తిలకించేందుకు గ్రామస్తులు, రాజకీయ నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.





## ఘనంగా ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కె చౌదరి కుమారుడు జనిత్ చౌదరి జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కె చౌదరి కుమారుడు చిరంజీవి జనిత్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా సీనియర్ నాయకులు,ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మరియు ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని చిరంజీవి జనిత్ చౌదరి కి కేక్ కట్ చేయించి, ఆశీర్వదించడం జరిగింది . ఈ కార్యక్రమం లో మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్ , విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## లింగంపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన

- సర్పంచ్ వడ్ల శోభ పరమేష్
- ప్రైవేట్ పాఠశాలలకు పంపించి ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తే బాగుంటుంది

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండలం**

నవాబుపేట్ మండలం లింగంపల్లి గ్రామం లో గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన వడ్ల శోభ పరమేష్ మాట్లాడుతూ. గ్రామంలో ప్రజలు నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గెలిపించినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించి అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు ఆమె మాట్లాడుతూ. గ్రామం లోని ప్రతి వార్డ్ మెంబర్ సలహాలతో ప్రతి గల్లీకి రోడ్లు వీధిలైట్లు మోరీలు అండర్ డ్రైనేజీలు అదేవిధంగా త్రాగునీటి సమ స్యలు లేకుండా ప్రతి దానిపై సమస్యను పరిష్కరించి తీరుస్తానని పేర్కొన్నారు ప్రైవేట్ పాఠశాల కు వెళ్తున్న విద్యార్థులకు సమస్యల తరబడి ఫీజులు కట్టలేక తల్లిద ండ్రులు ఎంతో ఇబ్బంది పడు తున్నారు అలాకాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించి పాఠశాలలను అభివృద్ధి చేస్తే ప్రైవేట్ పాఠశాలలు పెట్టే ఫీజులతో విద్యార్థులకు ఇన్సూరెన్స్ చేసుకున్న తన సొంత ఖర్చులకు ఇంటి ఖర్చులకు ఆ డబ్బులు పనికి వస్తాయని వారు పేర్కొన్నారు అదేవిధంగా, ప్రతి విద్యార్థికి పాలసీ ఇన్సూరెన్స్ ఇచ్చే విధంగా కార్యక్రమం తీసుకురావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. దానితోపాటు విద్య వైద్యరంగంలో గ్రామానికి సంబంధించి ఎలాంటి అభివృద్ధికైనా ముందుంది చేస్తానని వడ్ల శోభ పరమేష్ పేర్కొన్నారు 8వ వార్డు మెంబర్ పాండురంగం మాట్లాడుతూ గ్రామానికి వార్డులో గల ప్రజలు నామీద నమ్మకంతో నన్ను గెలిపించినందుకు వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే సర్పంచ్ తో మాట్లాడి సమస్యను తీరుస్తానని తెలిపారు అదే విధంగా వార్డులో ఏవైనా ఒక తప్పులు ఉంటే వెంటనే నాకు సమాచారం ఇవ్వాలని ప్రతి కుటుంబానికి అండగా నిలబడి అభివృద్ధి చేస్తానని పాండురంగం తెలిపారు. నాతోపాటు ప్రతి వార్డు మెంబర్ తన గ్రామానికి సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లు అందరు కలిసి ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని పేర్కొన్నారు.



## రుద్రంగి కాంప్లెక్స్ సమావేశంలో గణిత మేళా

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగిలో ఉన్నత పాఠశాల సముదాయాల సమావేశం నిర్వహించడం జరిగినది ఇందులో చందుర్తి రుద్రంగి పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు దీనిలో అభ్యాసన సామర్థ్యాల అభివృద్ధి పై శిక్షణ అందించారు దీనిలో గణిత మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ జన్మ దినాన్ని పురస్కరించుకుని గణిత మేళా నిర్వహించారు విద్యార్థులు గణితానికి సంబంధించి వివిధ ఆకారాలు, భోధన ఉపకరణాలు గణిత నమూనాలు తయారు చేసి చతుర్విధ ప్రక్రియలను సులభంగా పిల్లకు భోధించేందుకు వీలకలిగేలా ఉన్నాయి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముఖేష్ జలెందర్ రెడ్డి లక్ష్మన్ శ్రీనివాస్ శ్రీధర్ రామస్వామి పాల్గొన్నారు.



# కాకా వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మాజీ కేంద్ర మంత్రి, దివంగత నాయకులు గడ్డం వెంకటస్వామి (కాకా) వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి కేవలం ఒక నాయకుడే కాదని, లక్షలాది మంది కార్మికుల, నిరుపేదల గొంతుకగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఒక సాధారణ కార్మికుడి స్థాయి నుండి కేంద్ర మంత్రి స్థాయి వరకు ఎదిగిన ఆయన జీవితం నేటి తరం నాయకులకు, యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ముఖ్యంగా పేదలకు గూడు కల్పించడం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, వేలాది మందికి విద్యను అందించడం ద్వారా సమాజంలో వెలుగులు నింపారని ఎస్పీ వివరించారు. కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో ఆయన చూపిన చొరవను స్ఫూర్తిగా తీసుకుని బాధ్యతాయుతంగా మెలగడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు కె.డేవిడ్ విజయ్ కుమార్,అంజాద్ పాషా లు,పి.సురేష్ లు, ఆర్ఎస్ఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొని కాకా గారికి నివాళులు అర్పించారు.



# కేశవపల్లి నూతన గ్రామ సర్పంచ్ పాలకవర్గం మహోత్సవం

**- గ్రామ సర్పంచ్ మబ్బు పావని మాణిక్యం**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం

నవాబు పెట్ మండలం కేశవ పల్లి గ్రామ సర్పంచ్ వార్డ్ నెంబర్లతో కలిసి నూతన కార్యవర్గ మహోత్సవాన్ని నిర్మించడం జరిగింది నూతన సర్పంచ్ మబ్బు మాణిక్యం పావని సర్పంచిగా ప్రమాణస్వీకారం ఏర్పాటు చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు వీధిదీపాలుటి సమస్యలు పలు సమస్యలపై ఎలాంటివి ఉన్న నెరవేరుస్తానని అదేవిధంగా నాపై నమ్మకంతో ప్రజలు నన్ను సర్పంచిగా గెలిపించడంతో నేను కేశవ పల్లి గ్రామానికి రుణపడి ఉంటానని ప్రమాణం చేయడం జరిగింది. గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తీరుస్తానని గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగా శాశక్తుల కృషి చేస్తానని నన్ను గ్రామ ప్రజలందరూ ఎల్లప్పుడూ గుర్తుండేలా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు నాతోపాటు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు అందరు సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు.




# 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితా లో నమోదు చేసుకోవాలి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియాపూర్ డివిజన్ పరిధిలో ఓంకార్ నగర్ లక్ష్మీ నగర్ కాలనీ సాయిబాబా మందిరం దగ్గర ఈరోజు నూతన ఓటు నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు నమోదు చేసుకోగలరని మనవి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మరియు సీనియర్ నాయకులు రాచమల్ల నాగేశ్వర గౌడ్, మాణిక్యరావు, గుండె గణేష్ ముదిరాజ్, విజేందర్ సింగ్, నల్లూరి పట్టాభిరామ్, పారానంది నాగులు, జాజి రావు శీను, ప్రభాకర్ మహేష్, చోటురామ్ దుర్గ మహిళా నాయకురాలు మాధురి మొదలగు వారు పాల్గొనడం జరిగింది.




# విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ

హైదరాబాద్,డిసెంబరు 22 నీలగిరి వార్త

విద్యుత్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 17.651 శాతం డీఏను ఖరారు చేసింది. 2025 , జూలై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు కానుంది. డీఏ పెంపు ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆమోదం తెలిపారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉద్యోగులందరికీ డీఏ వర్తిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మొత్తం 71,387 మంది ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు లబ్ది చేకూరనుంది. అంతేకాకుండా విద్యుత్ సంస్థలపై నెలకు 9.39 కోట్ల రూపాయల అదనపు ఆర్థిక భారం పడనుంది.

# ఎల్లకొండ సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన

**- కావలి కొండల్ యాదవ్ సర్పంచ్**

**- ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామ సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన కావలి కొండల్ యాదవ కు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు మండల అధికారులు నేపథ్యంలో గ్రామపంచాయతీ ఆవరణంలో పదవి బాధ్యతలు చేపట్టి తన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని పేర్కొన్నారు సర్పంచ్ కొండలు యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగా కృషి చేస్తానని ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన వెన్నంటే ఉండి ఆదుకుంటానని అన్నారు. గ్రామంలో నాకు ఇంత మెజార్టీ ఇచ్చి ఒక తమ్ముడిగా ఒక బిడ్డగా దీవించి గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా కష్టపడి పని చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలో రోడ్ల సమస్యలు కానీ మోరీల సమస్యలు కానీ ఆరోగ్యం పై ఎలాంటి ఇబ్బందులు ఉన్న వాటిపైన ఎక్కువ దృష్టి పెడతానని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా కష్టపడి పని చేస్తానని పేర్కొన్నారు. ఎలాంటి కులమత బేధాలు లేకుండా అందరిని ఒకే దాటిగా చూసుకుని అందరితో మంచి పేరు తెచ్చుకొని గ్రామాన్ని అభివృద్ధిపరిచే విధంగా చూసుకుంటానని ప్రభుత్వం నుంచి అధిక నిధులు రాబట్టి ప్రభుత్వ ఆయాయంలో ఎల్లకొండ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని నాతోటి ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు అందరూ సహకరించి గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధంగా చేయూతనివ్వాలని ఎల్లకొండ సర్పంచ్ కొండల్ యాదవ్ కొనియాడారు. ఇప్పటివరకు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అనే విధంగా ప్రతి పేదవారికి అన్ని విధాలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా గ్రామంలో ఏ ఒక్కరిని తక్కువ చేసి చూడకుండా ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా పనిచేస్తానని ఎల్లకొండ సర్పంచ్ కొండలు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్ పెంటని రామచందర్, వార్డ్ మెంబర్లు కే పద్మ శేఖర్, బి పాండు, జి పద్మమ్మ వెంకటయ్య, ఎస్.ఉమాదేవి గుణాకర్ రెడ్డి, హెచ్ శ్రీనివాస్, హెచ్ లక్ష్మి జోగయ్య, బీ.గాలయ్య, ఎం సరిత ప్రకాష్, కే వెంకటయ్య, ఏం నరేష్ తో, కలసి పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది.



# సూపర్ మాక్స్ కంపెనీలో జరిగిన దొంగతనంపై సమగ్ర విచారణ జరపాలి కార్మికులకు న్యాయం చేయాలి

**- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్**

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సూపర్ మ్యాక్స్ పరిశ్రమలో జరిగిన కోట్ల రూపాయల దొంగతనంపై సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం గేటు దగ్గర సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ మరియు సిఐటియు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర అశోక్ మాట్లాడుతూ సూపర్ మాక్స్ కార్మికులకు 2022 జూలై నుండి డిసెంబర్ 2023 వరకు దాదాపు 18 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయి అవి ఇంత వరకు యాజమాన్యం వేతనాలు చెల్లించ లేదు దీనికి తోడు 2024 జనవరి నుండి పరిశ్రమను పూర్తిగా మూసి వేయడం జరిగింది గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి తమకున్నటువంటి ఇబ్బందుల్ని మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన కార్మికులకు ఎలాంటి న్యాయం జరగలేదు 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా మాకు ఓట్లు వేసి గెలిపియండి మా ప్రభుత్వం వచ్చిన వెంటనే న్యాయం చేస్తామని చెప్పడం జరిగిందఅన్నారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు సూపర్ మ్యాక్స్ కార్మికులకు పోయిన బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంగానీ ఏమీ న్యాయం చేయకపోగా కంపెనీలో ఉన్న మిషనరీ ని కూడా దొంగల బారి నుండి కాపాడలేకపోయిందని ఇంకోపక్క యాజమాన్యం కార్మికులకు సెటిల్మెంట్ విషయంలో చేతులు చేతులెత్తేసిన తర్వాత 2024 జనవరి నుండి వాళ్లు కంపెనీని కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరిగింది అయినా ఇప్పటిదాకా కార్మికులకు న్యాయం జరగకపోగా కంపెనీ లోపట ఉన్నటువంటి కోట్ల మిషనరీని గుట్టు చప్పుడు కాకుండా దొంగతనంగా తరలించడం జరిగింది ఒకపక్కనేమో కంపెనీలో కార్మికులు ఆర్థిక ఇబ్బందుల తోటి దాదాపు 50 మంది కార్మికులు చనిపోగా. ప్రభుత్వంగానీ యాజమాన్యం కానీ స్పందించకపోవడం సోచనీయమని అన్నారు. ఈ మిషనరీ తరలింపులో పాత యాజమాన్యం మల్హోత్రా పాత్ర గాని. కంపెనీ మేనేజ్మెంట్ పెద్ద తలకాయల పాత్ర గాని లేకుండా ఇన్ని కోట్ల విలువ చేసే మిషనరీ దొంగతనంగా పక్కా ప్లాన్ ప్రకారం బయటకు వెళ్ళదని అన్నారు ఈ దొంగతనంపై సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు లేనిపక్షంలో సిఐటియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న మిగతా కార్మిక సంఘాలను కూడా కలుపుకొని జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులుఈ.దేవదానం మండల నాయకులు. పసుల అంజయ్య కే.శీను కంపెనీకి సంబంధించిన కార్మిక నాయకులు వి.ఈశ్వరరావు ఐఎస్ రావు. లక్ష్మారెడ్డి రాజిరెడ్డి. శీను కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.




# నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

**- అత్తాపూర్ సర్పంచ్ సంతోష్ రెడ్డి**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

ప్రజలు బాగుంటే గ్రామం అభివృద్ధి చెందినట్లే నాకు నా గ్రామ ప్రజలు నా కుటుంబ సభ్యులు వారు బాగుంటే నా గ్రామం అభివృధి చెందినట్లు అని అత్తాపూర్ సర్పంచ్ సంతోష్ రెడ్డి అన్నారు. సోమవారం నవాబుపేట్ మండలంలోని అత్తాపూర్ గ్రామంలో తన సొంత డబ్బులతో గ్రామ ప్రజలకు పోస్టల్ వ్యాకిగత భీమా చేయించారు.తమ గ్రామ ప్రజల ఆరోగ్య భద్రతే ముఖ్యమని అన్నారు.నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారం రోజు గ్రామ ప్రజలకు సుమారు రెండు లక్షలతో ప్రమాద భీమా చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్టార్ట్ హెల్త్ కొత్త అదనపు బెనిఫిట్స్ ఇప్పుడు మన స్టార్ హెల్త్ ఇన్సూరెన్సులో ఏదైనా ప్రమాదం జరిగి హాస్పిటల్లో జాయిన్ అయితే మనకు ఎమౌంట్ ముందుగా పే చెయ్యనవసరం లేకుండానే మనకు టైఅప్ అయిన హాస్పిటల్లో చేరి ఫ్రీ గా ట్రీట్మెంట్ చేయించుకోవచ్చు.అలాగే రక్తం కొనుగోలుకు, మెడిసెన్స్ రావాణకు ,చేతి కర్రకు మరియు వీల్ చైర్ కొనుగోలుకు ఇవ్వడం జరుగుతుంది. హెవీ వెహికల్ డ్రైవర్లు12 సం.ల కన్‌స్ట్రక్షన్ కార్మికులు తాపీ, పెయింటింగ్, వడ్రంగి, హౌస్ ఎలక్ట్రికల్ కార్మికులకు కవరేజ్ ఉంటుంది.ఈ భీమా లాగ్-ఇన్ తేదీ నుండి 15 రోజుల తర్వాత పాలసీ అమలులోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ విజయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, సర్పంచ్ సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ స్వరూప భీమయ్య,ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి జర్నలిస్టుల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు

**- టీయూడబ్ల్యూజే నాయకులు**

**- చందానగర్ లో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం..**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

దశాబ్దాలుగా శేరిలింగంపల్లి జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కల సాకారం దిశగా అడుగులు పడుతున్నాయని టియుడబ్ల్యూజే నాయకులు తెలిపారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సోమవారం రోజున శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సగరలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అండదండలతో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో చందానగర్ లో శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గత ప్రభుత్వం 1 ఎకరా స్థలాన్ని కేటాయించిందని అన్నారు. సదరు స్థలంలో జర్నలిస్టులకు సొంతింటి కలను సాకారం చేసేందుకు టియుడబ్ల్యూజే, ప్రెస్ క్లబ్ ల ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా ఈ స్థలం పక్కనే ఉన్న మరో ఎకరా స్థలం మంజూరు కోసం ప్రయత్నిస్తున్నామని, ఇప్పటికే ఈ విషయాన్ని ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లిలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగే విధంగా టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ ను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన ఘనత తమదని.. ఎక్కడా లేని విధంగా అక్రిడేషన్ కార్డులను పెంచి వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డులను అందజేశామని అన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ కాలపరిమితి ముగిసి 20 నెలలు గడుస్తున్నా రెన్యువల్ చేయడం లేదని వాపోయారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్ల్యూజే ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. శేరిలింగంపల్లిలో పనిచేస్తున్న జర్నలిస్టులందరినీ సమన్వయం చేసుకుంటూ ఇళ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎల్ఐసి ఏఓఐ ఆవిర్భావ వేడుకలు

- జెండాను ఎగరవేసిన డివిజన్ అధ్యక్షులు
- 22 సంవత్సరాలు పూర్తి చేసుకుని 23వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఏవోఐ
- స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేసిన యూనియన్ నాయకులు

**దేవరకొండ నీలగిరి వార్త**

ఎల్ఐసి ఏజెంట్లు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఏవోఐ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ ఎల్ఐసి కార్యాలయ ఆవరణలో సోమవారం జెండాను డివిజన్ అధ్యక్షులు చంద్రవంక చినరాములు ముదిరాజ్ ఎగరవేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా సంఘం చేసిన కృషిని సాధించిన విజయాలను వివరిస్తూ 23వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో గతంలో ఎప్పటికప్పుడు ఎల్ఐసి లో వస్తున్న మార్పులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వా నిర్ణయాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని తెలిపారు పాలసీలపై జిఎస్టి రద్దు కార్పొరేషన్ కంపెనీల కుట్రలు వాటిపై సంఘం చేస్తున్న కృషి ఇన్సూరెన్స్ రెగ్యులారిటీ లో జరుగుతున్న పరిణామాల దృష్టిలో ఉంచుకొని పాలసీదారులకు ఎల్ ఐసి సంస్థ ఏజెంట్లకు ఎలాంటి నష్టం జరగకుండా ఏవోఐ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. సంస్థ చేసిన కృషిని వివరిస్తూనే మరింత ముందుకు పోవడానికి ఏజెంట్ల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు .దేవరకొండ ప్రాంతానికి వచ్చిన మంచి పేరును ప్రత్యేక గుర్తింపును వారు



ఈ విధంగా వివరించారు. సంఘ సభ్యులకు తెలియపరచి వైభవపేతంగా సంబరాలు నిర్వహించి స్వీట్లు పంచి 23వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చంద్రవంక చిన్న రాములు ముదిరాజ్ , బ్రాంచ్ బ్రాంచ్ ప్రెసిడెంట్ కొలుకులపల్లి రామన్, సెక్రటరీ నోముల వెంకట్ నారాయణ, జిల్లా నాయకులు ఎం. పర్వత్ రెడ్డి, ఆర్. మోతిలాల్, రవి కుమార్, బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఎస్ రామ్మో చౌహాన్, ఎంప్లాయిస్ ఐ సి ఈ యు నాయకులు, లియాఫీనాయకులు బిఎంఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోగు వారి గూడెం సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన కొండా అరుణ -సోమయ్య

- ఉప సర్పంచ్ గా బండ్ల పద్మ రెండున్నర సంవత్సరాలు, తర్వాత బండ్ల శ్రావణి

**మిర్యాలగూడ/ డిసెంబర్ 22/ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల గోగు వారిగూడెం గ్రామ సర్పంచ్ గా కొండా అరుణ సోమవారం ఉదయం 11:50 నిమిషాలకు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఉప సర్పంచ్ గా బండ్ల పద్మ రెండున్నర సంవత్సరాలు అలాగే వార్డు మెంబర్లు 8 మంది సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండా అరుణ మాట్లాడుతూ నన్ను కల్పించిన గ్రామ ప్రజలకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాజకీయాలకు కులమతాలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి నిరంతరం తోడ్పడత అని, సమస్య ఎక్కడ వచ్చిన వెంటనే స్పందిస్తానని అన్నారు. మరి ముఖ్యంగా నా విజయానికి తోడ్పడ్డ సంక్రాంతి లక్ష్మారావు, ఊట్ల మల్లయ్య కు ధన్యవాదాలు తెలిపారు విజయానికి తోడ్పడు అందించిన గ్రామ పెద్దలకు యువకులకు సన్మాన కార్యక్రమం చేశారు. డీజే లతో అలరించి గ్రామమంతా సందడి వాతావరణం నెలకొన్న ది.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి జగదీష్, గ్రామ పెద్దలు సంక్రాంతి వెంకటేశ్వర రావు, లక్ష్మారావు, ఊట్ల మల్లయ్య, సంక్రాంతి శ్రీనివాసరావు, మైలపల్లి వెంకటేశ్వర్లు



బందనకంటి ద్రోణాచారి, లేళ్ళ రామారావు, ఊట్ల కృష్ణయ్య,ఉప్పునేని నరసింహారావు, శిల్పాచారి,బండ్ల పాపయ్య, మట్టిపల్లి లింగయ్య, కొండ సతీష్, నామ అశోక్, నిరుడు శివ, మదనాచారి, ముద్దం నాగరాజ్, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తాను

- టేకుమట్ల గ్రామ సర్పంచ్ గా పదవి ప్రమాణ స్వీకారం చేసిన గట్టు జ్యోతి శ్రీనివాస్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

టేకుమట్ల గ్రామ పంచాయతి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు తీసుకుని వస్తానని టేకుమట్ల గ్రామ సర్పంచ్ గట్టు జ్యోతి శ్రీనివాస్ అన్నారు. సోమవారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన గట్టు జ్యోతి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గా దిండిగాల శివాజి, వార్డు మెంబర్ లుగా నీరుడు సురేష్, చేతరాజుపల్లి వీరయ్య, చింతమల్ల వేణు ప్రతాప్, చింతపల్లి శిరీష, బొడ్డు జానకి దాసరి శ్రీనివాస్, సూరారపు పూలమ్మ, కాంపాటి రమేష్, దుర్గం యాదయ్య, చింతలచేరి శ్రీనివాస్, కల్లెపల్లి మహేశ్వరిలు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమం లో ఎంపిడివొ బాల కిషన్, పంచాయతి కార్యదర్శి దళవాయి నరసింహారావు , సూర్యాపేట మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, నిమ్మల వెంకన్న, నేరెళ్ళ మధు, గ్రామ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





# మద్దిరాలలో కొలువుదీరిన నూతన పాలకవర్గం

**నీలగిరి వార్త డిసెంబర్ 23**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం మద్దిరాల గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది మండల కేంద్రంలోని మద్దిరాల గ్రామ సర్పంచిగా రాంపాక నాగరాజు ఉప సర్పంచ్ కసనబోయిన లింగమ్మ తో పాటు వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణస్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించారు ఈ సందర్భంగా మద్దిరాల గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి మద్దిరాల గ్రామ ప్రజలు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి దిశగా కృషిచేసి ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తూ మౌలిక సదుపాయాలు అభివృద్ధి పరిశుభ్రత సంక్షేమ పథకాల అమలులో నూతన పాలకవర్గం కీలక పాత్ర పోషిస్తుందని మండలంలోనే మన మద్దిరాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో నూతన ఉత్సాహం నెలకొనగా ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నూతన పాలకవర్గానికి మద్దతు తెలిపారు ఈ కార్యక్రమానికి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు యన్ కవిత స్థానిక తాసిల్దార్ ఆఫ్షా పర్వీన పంచాయతీ సెక్రటరీ స్వామి మాజీ సర్పంచ్ ఇంతియాజ్ రజాక్ మరియు మాజీ ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా కొండమల్లేపల్లి సర్పంచిగా పసునూరి యుగంధర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా వస్తునూరు యుగంధర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అలాగే ఉపసర్పంచి కోడిదల పద్మ వెంకటయ్య మరియు వార్డ్ మెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యుగంధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు అలాగే గ్రామ అభివృద్ధి కోసం ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు అందరిని కలుపుకుపోయి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ ఇబ్బంది వచ్చిన నేరుగా కలిసి విన్నపము చేసుకోవచ్చని తెలిపారు. అలాగే గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బాలునాయక్ గారి సహకారంతో అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ డాకూ నాయక్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, కొండమల్లెపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరు వేమన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు

- ఘనంగా గణిత దినోత్సవం ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దేవరకొండ లో గణిత పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఏర్పాటుచేసిన మ్యాథమెటిక్స్ సెమినార్ కి దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ ని ఆహ్వానించడం జరిగింది. ఈ యొక్క సెమినార్ ప్రదర్శనను చూసి ఆ విద్యార్థుల యొక్క నైపుణ్యాన్ని చాలా మెచ్చుకోవడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థిని కూడా ఈ సందర్భంగా రాము చోహన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . ఈ సెమినార్ని ఉద్దేశించి ఎస్. రాము చౌహాన్ ఉపన్యాసం ఇవ్వడం జరిగింది .ఆ ఉపన్యాసంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మీరందరూ ఒక ఐఏఎస్ ఒక ఐపీఎస్ అధికారులుగా బాగా కష్టపడి చదివి సాధించాలని ఆ విద్యార్థులకు వివరించడం జరిగింది ఉపాధ్యాయులను కూడా ఈ సందర్భంగా కొనియాడడం జరిగింది .ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి , ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ ,వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు ఏజెంట్ నాయకులు పాల్గొన్నారు.




# ఏకగ్రీవ గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం

- గ్రామ అభివృద్ధి తన లక్ష్యం
- మర్రి చెట్టు తండా ఏకగ్రీవ సర్పంచ్ నేనావత్ గీత జై లాల్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని మర్రిచెట్టు తాండ ఏకగ్రీవ గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు నెంబర్ల ప్రమాణ స్వీకారం సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషలాఫీసర్ తౌరియా సెక్రటరీ కీర్తి లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన ఏకగ్రీవ సర్పంచ్ నేనావత్ గీత జైలాల్ మాట్లాడుతూ తనను గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికచేసిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి తాను అహర్నిశలు కృషిచేసి గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ నేనావత్ గీత జైలాల్, ఉప సర్పంచ్ మూడవత్ బాలు, వార్డు సభ్యులు నేనావత్ కిషన్ నేనావత్ బుజ్జి , నేనావత్ నీలా, నేనావత్ జయలాల్, నేనావత్ మంజుల, లను స్పెషలాఫీసర్ తౌరియా సెక్రటరీ కీర్తి ప్రమాణ స్వీకారం చేయించారు.



# కట్టకొమ్ముతాండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన నేనావత్ జ్యోతి పాండు నాయక్

- కట్ట కొమ్ముతాండ గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం

**దేవరకొండ నీలగిరి వార్త**

గ్రామపంచాయతీ అభివృద్ధి సంక్షేమం తనకు రెండు కండ్లు లాంటివని కట్ట కొమ్ముతాండ గ్రామపంచాయతీ సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ అన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కట్ట కొమ్ముతాండ గ్రామపంచాయతీ సర్పంచ్ గా నేనావత్ జ్యోతి పాండు నాయక్ ఉపసర్పంచ్ సభావాత్ లక్ష్మీ గోవింద నాయక్ తో పాటు వార్డు సభ్యులను గ్రామ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఉపసర్పంచ్ వార్డు సభ్యులను కలుపుకొని భవిష్యత్తు ప్రణాళికలను రచించి అభివృద్ధి సంక్షేమం వైపు నడిపించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. తనను గెలిపించిన తండా గ్రామపంచాయతీ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.




# నూతనంగా గెలుపొందిన చింత కుంట్ల బి ఆర్ ఎస్ సర్పంచ్ కావటి వెంకటేష్ మరియు వార్డు సభ్యులను సన్మానించిన

- బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్.

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన కొండమల్లేపల్లి మండలం లోని చింతకుంట్ల గ్రామ సర్పంచ్ (బిఆర్ఎస్) కావిటి వెంకటేష్ గారిని మరియు వార్డు సభ్యులను బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ గారు శాలువాతో సత్కరించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా గ్రామ ప్రజలు మీపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధిని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల నూతన సర్పంచ్. మరియు వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



# పర్మనెంట్ రూమును ఏర్పాటు చేయవద్దని - కలెక్టర్ కు ఫిర్యాదు

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్లో హన్సి వైన్స్ ప్రక్కన ఇటీవల పర్మినెంట్ రూమును ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ అధికారులు అనుమతులు ఇచ్చారని దీంతో కాలనీ వాసులకు మహిళలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తక్షణమే వైన్స్ పక్కన ఏర్పాటు చేయదలచిన పర్మనెంట్ రూమును ఏర్పాటు చేయవద్దని నలగొండ జిల్లా కలెక్టర్ కు సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదును సాయి నగర్ కాలిని ఫిర్యాదు చేశారు . ఈ సందర్భంగా సాయి నగర్ కాలనీవాసులు దొడ్డి జగతయ్య మాట్లాడుతూ వైన్స్ పర్మినెంట్ రూము ఏర్పాటు అనుమతులు ఇచ్చినట్లయితే మా ఇండ్లలోకి వచ్చి మద్యం తాగి మూత్ర విసర్జన చేస్తారని ఇప్పటికే వైన్స్ నుండి తాగి వస్తున్నారని ఇక్కడ మహిళలకు తీవ్రమైన ఇబ్బంది కలుగుతుందని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఫిర్యాదు స్వీకరించి తక్షణమే అధికారులు పర్మనెంట్ రూమును ఏర్పాటు చేయకుండా చర్యలు చేపట్టాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు కోరారు. ఫిర్యాదు అందించిన వారిలో దొడ్డి జగతయ్య, ఎన్ లలిత, ఎస్ .రత్నమాల, కె. విజయలక్ష్మి, ఎన్. సునీత, తదితరులు ఉన్నారు.

# కమలాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులప్రమాణస్వీకారం

- ప్రమాణ స్వీకారం చేసిన కమలాపూర్ సర్పంచ్
- కాశిరెడ్డి సునీత వెంకట్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజల మనిషిగా ప్రజల కోసం ప్రజా సమస్యలను పరిష్కరించడానికి తనకు వచ్చిన జనరల్ అవకాశాల్లో సర్పంచ్ గా గెలిపించిన ప్రజానీకానికి తన జీవితాంతం రుణపడి ఉంటానని కమలాపూర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ కాశిరెడ్డి సునీత వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ బోదాసు రాములు వార్డు సభ్యులతో స్పెషల్ ఆఫీసర్ మధు ,సెక్రటరీ సతీష్, లు నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాశిరెడ్డి సునీత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా తన వంతు కృషి చేస్తానని గ్రామాల్లో అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేపాని ఇద్దయ్య, భానుచందర్, కాశిరెడ్డి రవీందర్ రెడ్డి , జహీందర్ రెడ్డి,గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎర్కారం గ్రామ పాలకవర్గాన్ని అభినందించిన కొప్పుల వేణారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట రూరల్ మండలం ఎర్కారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కుంటిగొర్ల శ్రీను యాదవ్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నూతన పాలక వర్గం ఎల్లప్పుడూ అందుబాటులో వుండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోదాల రంగయ్య, మోదాల ముత్తయ్య, గొంగడి ముత్తయ్య, నిమ్మల అమృతారెడ్డి, రాచగుండ్ల రమేష్, ఆవుదొడ్డి రమేష్, గ్రామ కార్యదర్శి అరుణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# సూర్య తండ ఏకగ్రీవ సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసిన నేనావత్ కవిత లచ్చిరాం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సొంత గ్రామానికి సర్పంచ్ గా ఎన్నిక కావడం నా అదృష్టం
- ఎమ్మెల్యే బాలు నాయక్ పూర్తి సహకారం
- ఉప సర్పంచ్ వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం
- ఆదర్శ గ్రామ పంచాయతీగా ఎమ్మెల్యే సహకారంతో తీర్చిదిద్దుతా

**దేవరకొండ నీలగిరి వార్త**

గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసి ఆదర్శ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని సూర్య తండా ఏకగ్రీవ సర్పంచ్ నేనావత్ కవిత లచ్చిరాం అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సూర్య తండా సర్పంచిగా నేనావత్ కవిత లచ్చిరాం ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గా నేనావత్ కవిత లచ్చిరాం ఆమెతోపాటు ఉపసర్పంచ్ కోర్ర రవీందర్ , వార్డు సభ్యులుగా నేనావత్ భారతి, నేనావత్ శ్రీకాంత్, కోర్ర కన్వర్ సింగ్, కోర్ర మోతి, నేనావత్ విజయ, నేనావత్ దాస్య, నేనావత్ అలివేలు, లను స్పెషలాఫీసర్ సెక్రెటరీ ప్రమాణస్వీకారం చేయించారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఏసీపీతో సహా సీఐ, ఎస్ఐలు సస్పెండ్

- వరంగల్ పోలీస్ కమిషనరేట్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గతంలో వరంగల్ ఏసీపీ గా విధులు నిర్వహించిన నందిరాం నాయక్ తో పాటు ప్రస్తుతం సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ గోపి, ఎస్ఐ విఠల్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పోలీస్ డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. వీరు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే సమయంలో మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసులు నమోదు చేసినట్లుగా ఫిర్యాదురావడంతో దీనిపై విచారణ జరిపి అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ ముగ్గురు పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తూ డీజిపి ఉత్తర్వులు జారీ చేశారు.



# జిల్లెపల్లి గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీ ప్రసన్న

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలం జిల్లేపల్లి గ్రామంలో సర్పంచ్ ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన గొట్టె లక్ష్మీ ప్రసన్న ఉపసర్పంచ్ పోతురాజు ధనరాజు వార్డు సభ్యులు పండ్ల శ్యామలమ్మ సంకు అలివేలు ఎయిర్టెల్ రమేష్ గొట్టె కిరణ్ నీరుగాంటి సైదులు సంకపల్లి సంగీత సంకేపల్లి నరేష్ రెడ్డి లు గ్రామ పెద్దలు గ్రామస్తులు అధికారుల ఆధ్వర్యంలో ప్రమాణ శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా వారు సర్పంచ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన స్వలాభాల కోసం కాకుండా గ్రామాభివృద్ధికి పాటుపడుతూ గతంలో గ్రామ అభివృద్ధి అందంగా మాత్రం జరగగా ఈ ఐదు సంవత్సరాలు ప్రజా పాలన లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వన బాల్నాయక్ ఆశీర్వాదంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె తెలిపారు. గ్రామంలో సకల సౌకర్యాలు ప్రజలకు అదే విధంగా ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందరికి అందేలా కృషి చేస్తూ ఉంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు

- ఓడిపోయిన అభ్యర్థులు అధైర్య పడకుండా ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకురండి ఎన్నికలప్పుడే రాజకీయాలు ఎన్నికలు అయిపోయాక సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలి
- పదవులు శాశ్వతం కాదు మనం చేసే పనులే శాశ్వతం
- సర్పంచులు వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకార మహోత్సవంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు, నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 22:**

మునుగోడు నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ మెంబర్లకు సోమవారం ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.మునుగోడు చీకటిమామిడి కొంపెల్లి గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ మెంబర్లకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉండాలని ఎన్నికలు అయిపోయాక అందరూ కలిసిమెలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎవరు ఏ పార్టీలో ఉన్న ఎవరు ఏ నాయకుని వెంట ఉన్నా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.గ్రామంలో పార్టీల కతీతంగా నిరుపేదలైన అర్హులకు ప్రభుత్వ సంక్షేమాలు అందించడంలో సర్పంచులు ముందుండాలన్నారు. మన పార్టీ కాదు అవతల పార్టీ అని ఏ ఒక్కరు కూడా అర్హులైన నిరుపేదలను విస్మరించవద్దని కోరారు. గ్రామాల అభివృద్ధి లో ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో క్రైమ్ రేట్ అత్యంత తక్కువగా ఉన్న నియోజకవర్గ మన మునుగోడు నియోజకవర్గం అని, ఎన్నికల అప్పుడే పార్టీలు రాజకీయాలని ఎన్నికల తర్వాత అందరూ సోదర భావంతో కలిసిమెలిసి పనిచేసు కోవాల్సిందేనని అటువంటి సోదర భావ వాతావరణాన్ని గ్రామాలలో నెలకొల్పేలా సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు ప్రయత్నించాలన్నారు... ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయామని ఇంట్లో కూర్చోకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయా లన్నారు. ప్రతి పని ప్రభుత్వమే చేయాలంటే ఆలస్యం అవుతుందని, గ్రామాలలో ఆర్థికంగా బలపడిన వ్యక్తులు తమ గ్రామాభివృద్ధి కోసం సమయం, నిధులు కేటాయిం చినట్లయితే గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు గ్రామాలలో పేదరికం నిర్మూలించవచ్చని పిలుపునిచ్చారు. తమ సొంత గ్రామమైన బ్రాహ్మణ వెల్లంల ఆడపడుచును కొంపెల్లి గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు బ్రాహ్మణ వెల్లంల గ్రామం తరపున వెధిర బ్రదర్స్ కి కృతజ్ఞతలు తెలిపారు.పాలకవర్గం లేక గ్రామాలలో సమస్యలన్నీ పెండింగ్లో ఉన్నాయని సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు సమస్యల పరిష్కారం కోసం కృతనిశ్చయంతో పనిచేయాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటు నల్గొండ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ పున్నకైలాష్ నేత, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మండలాల గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామాల్లో ఘనంగా నూతన సర్పంచుల ప్రమాణ స్వీకరణ మహోత్సవం

- కొలువుదీరిన నూతన సర్పంచులు, ఉపసర్పంచులు వార్డు మెంబర్లు
- ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి హాజరైన గ్రామాల ప్రజలు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: డిసెంబర్ 22:**

మునగాల:మండలంలో ఈనెల 14న నిర్వహించిన రెండో విడత స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన 22 గ్రామాల సర్పంచులు, 210 మంది వార్డ్ మెంబర్లు ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామాలకు కేటాయించిన గ్రామ ప్రత్యేక అధికారులు చేత ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈసందర్భంగా మునగాల గ్రామ సర్పంచిగా ఎన్నికైన నల్లపాటి ప్రమీల శ్రీనివాస్,వార్డు సభ్యులు, తాడువాయి గ్రామసర్పంచ్ గా ఎన్నికైన కొలిశెట్టి బుచ్చిపాపయ్య రాంబాయమ్మ,వార్డ్ సభ్యులు, ఆకుపాముల గ్రామసర్పంచ్ గా ఎన్నికైన, విలాసకవి రమేష్ రాజు వసుంధర,వార్డుసభ్యులు, కలకోవ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మండవ వెంకటాద్రి, వార్డుసభ్యులు, గణపవరం గ్రామసర్పంచ్ ఎన్నికైన అమరబోయిన మట్టయ్య, వార్డు సభ్యులు నారాయణగూడెం గ్రామ సర్పంచిగా ఎన్నికైన కాంపాటి వెంకటేశ్వర్లు, వార్డుసభ్యులు, నరసింహపురం గ్రామసర్పంచిగా ఎన్నికైన వేమూరి సత్యనారాయణ, వార్డుసభ్యులు, రేపాల గ్రామా సర్పంచిగా ఎన్నికైన మొగిలిచర్ల సత్యనారాయణ, వార్డుసభ్యులు, నరసింహులగూడెం గ్రామ సర్పంచిగా కుంచం నరసయ్య ఇందిరా,విజయరాఘవపురం గ్రామ సర్పంచిగా ఎన్నికైన సుంకర పిచ్చయ్య, వార్డుసభ్యులు, నేలమర్రి గ్రామసర్పంచిగా ఎన్నికైన రాంపంగు సుందరయ్య, వార్డుసభ్యులు, వెంకట్రాంపురం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైనబు సివెంక టేశ్వర్లు, వార్డుసభ్యులు, మాధవరం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఆరే సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, ముకుందాపురం గ్రామ సర్పంచిగా ఎన్నికైన కోలపూడి రాములమ్మ, వార్డుసభ్యులు,తిమ్మారెడ్డిగూడెం సర్పంచిగా ఎన్నికైన కోళ్లపూరి రాములమ్మ,వార్డు సభ్యులు, కోదండరామపురం గ్రామస ర్పంచిగా ఎన్నికైన బొబ్బిలి లావణ్య,వార్డుసభ్యులు, సీతానగరం గ్రామసర్పంచిగా ఎన్నికైన బాదావత్ వీరయ్య,వార్డు సభ్యులు, జగన్నాధపురం గ్రామ సర్పంచిగా ఎన్నికైన బొల్లం లింగరాజు యమునా, వార్డుసభ్యులు, బరాఖాత్ గూడెం గ్రామ సర్పంచిగా చల్ల గురవయ్య, వార్డుసభ్యులు, వీరితో పాటు అన్ని గ్రామాల సర్పంచులుగా ఎన్నికైన నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకార మహోత్సవంలో భారత రాజ్యాంగబద్ధంగా వారి విధులు సక్రమంగా నిర్వహిస్తామని ప్రమాణం చేశారు,ఈకార్యక్రమంలో ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, తహసిల్దార్ వి సరిత, ఏపీవో శైలజ, కిరణ్, యాసిన్, రామారావు, స్పెషల్ ఆఫీసర్ మరియుఆయా పార్టీల నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బోయపల్లి సురేందర్ అకాలమరణం ఊహించనిది

- కుమారుడి ప్రమాణస్వీకారం రోజే తండ్రి మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి
- నివాళులర్పించిన పలువురు నేతలు...

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 22:**

చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బోయపల్లి సురేందర్ అకాల మరణం ఊహించనిదని, కుమారుడు బోయపల్లి సురేష్ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసే రోజే తన తండ్రి మరణించారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం సురేందర్ మరణ వార్త తెలియగానే తుమ్మలపల్లి గ్రామానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ఆయన కుమారుడు బోయపల్లి రమేష్ ను, ఇటీవల పంచాయతి ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన బోయపల్లి సురేష్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరితో పాటు స్థానిక నాయకులు నివాళులర్పించారు.



# తూర్పుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా నాగవరం వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం

**దేవరకొండ నీలగిరి వార్త**

తూర్పుపల్లి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని తూర్పుపల్లి నూతన గ్రామ సర్పంచ్ నాగవరం వెంకటేశ్వరరావు అన్నారు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల తో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు.స్పెషల్ ఆఫీసర్ సెక్రెటరీ లు ప్రమాణ స్వీకార అనంతరం సర్పంచ్ నాగవరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో గతంలో సర్పంచ్ గా చేసిన తనకు గ్రామ అభివృద్ధి సంక్షేమం పట్ల పూర్తి అవగాహన ఉందని గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనకు అవకాశం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ దేవరకొండ పట్టణానికి అతి సమీపాన ఉన్నటువంటి పెద్ద గ్రామపంచాయతీ అయిన తూర్పుపల్లిని మరింత అభివృద్ధిగా తీర్చిదిద్దడం కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ గా అంకూరి సురేష్ లతోపాటు వార్డు సభ్యులు దర్శనపు విజయ కుమారి, పులిజాల అంజి , నేనావత్ కేశ నాయక్, బంగారు రాధిక, అంకురి జయలక్ష్మమ్మ , అంకురి రూప, నూతన గంటి వెంకటేష్, పులిజాల రవి, ఆంబోతు శంకర్,సభ్యులను గ్రామ కార్యదర్శి సైదమ్మ ప్రమాణ స్వీకారం చేయించగా ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరినీ కలుపుకొని జగన్నాధపురం గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషిచేయాలి

## - సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు షేక్ సైదా

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 22**

మునగాల: మండల పరిధిలోని జగన్నాధ పురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా బొల్లం యమున లింగరాజు.బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా వారిని సన్మాని స్తున్న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యు రాలు షేక్ సైదా మాట్లాడుతూ, ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందర్నీ కలుపుకొని గ్రామం సమగ్ర అభివృద్ధికి కృషి చేయా లన్నారు. ఈ గ్రామముతెలంగాణ సా యుధ అమరవీరులపోరాట యోధుల జన్మ నిచ్చిన గడ్డ అని అన్నారు. రాజకీయంగా జగన్నాధపురం గ్రామంచైతన్యవంతమైన గ్రామము అని అన్నారు. అర్హులైన పేద లందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు లేనివారికి రేషన్ కార్డులు అరత ఉండి పెన్షన్ రాని వారికి పెన్షన్లు అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. వీధిలైట్లు. మురికి కాలు వలు. అంతర్వర్గ రోడ్లు నిర్మాణం చేపట్టాలని వారు కోరారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్. ఉపసర్పంచ్. వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు.సిపిఎం గ్రామ శాఖఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లాకమిటీ సభ్యురాలు షేక్ ఖాజాబీ. మండల కమిటీసభ్యులు వీరబోయిన వెం కన్న. వెంపటి బ్రహ్మం. శాఖ కార్యదర్శులు భూతంవెంకన్న దైద సైదులు మరియు డివైఎఫ్ఐ నాయకులు షేక్ ఖాదర్. అధ్యక్ష కార్యదర్శులు దాసరి గురవయ్య. వెంపటి స్టాలిన్. యూత్ కమిటీ సభ్యులు రెడ్డి బోయిన మల్లేష్. నీలారపు వీరబాబు. బొల్లం సైదులు బొల్లం రవి నలమాధ ఉపేందర్. బొల్లం సతీష్. భూతం సతీష్. భూతం రాంబాబు. నలమాధ సైదులు. పార్టీ సభ్యులు గ్రామ మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఇదంపల్లి గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేసిన పేర్ల సతీష్

- గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా
- ఎమ్మెల్యే బాలు నాయక్ కృతజ్ఞతలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలం ఇదంపల్లి గ్రామ ంలో సర్పంచ్ పాలక వర్గం పదవి ప్రమాణ స్వీకార మహోత్సవం గ్రామంలోని గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నీలిమ ఏ ఈ ఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.శంకరయ్య ల ఆధ్వర్యంలో గ్రామ నూతన సర్పంచిగా పేర్ల సతీష్, ఉప సర్పంచ్ గా కర్నెకంటి చినజంగాచారి, పాలకవర్గ సభ్యులుగా ఇమ్మడి సరస్వతి నారిమల కొండలు మందుల మంజుల నల్లమల అలివేలమ్మ షేక్ అజీమ్ కొమ్ము రామకృష్ణ బొడ్డుపల్లి విజయలక్ష్మి నీరు కంటి శ్రీకాంత్ శిగ శ్రీశైలం లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన సర్పంచ్ పేర్ల సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజల విశ్వా సం తో బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ లు గ్రామాభివృద్ధి లక్ష్యం గా పెట్టుకుని పని చేస్తారని పారదర్శక పాలన సంక్షేమ పథ కాలు సమర్థాములు మౌలిక సదుపా యా లు మెరుగుదలపై దృష్టి సారింస్తానాని వారు తెలిపారు.ప్రజలతో సన్నిహితంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నని గ్రామన్ని అన్ని రంగాల్లో ముందడుగు దిశగా పనిచేస్తానని వారన్నారు.ఈ ఐదు సంవత్సరాల పదవీకాలంలో గ్రామాభి వృద్ధిలో భాగస్వామ్యం గ్రామ అభివృద్ధి యే ప్రధాన లక్ష్యంగా తన వంతు కృషి చేస్తా నని వారు తెలిపారు. తన వెన్నంటే ఉండి ముందుకు నడిపిన వార్డు సభ్యులకు నాయకులకు రుణపడి ఉంటానని వార న్నారు. గ్రామంలో మౌలిక వసతుల ఏర్పా టుకు మరింత కృషి చేస్తానని వారు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ తనను నిండు



మనసుతో దీవించి తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన పాల్గా పాలక వర్గాన్ని గ్రామ ప్రజలందరూ అందరినీ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో గణిత దినోత్సవ వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో గణిత దినోత్సవ వేడుకలను సోమవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిన్నారులు గణితం సులభ పద్ధతి పై చిత్రమాలికలను తయారు చేసి అబ్బు రపరిచారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చేరుపల్లి రాజేష్ మాట్లాడుతూ భారత దేశం గర్వించదగిన గణిత పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ అని తెలిపారు. విద్యార్థులు గణితం పట్ల మక్కువ పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# తెరటుపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన - సింగం వెంకటేశ్వర్లు

**గట్టుపల్, నీలగిరి వార్త ప్రతినిధీ, డిసెంబర్ 22:**

గట్టుపల్ మండలంలోని తేరటుపల్లి గ్రామ సర్పంచ్ గా సింగం వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు.సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సింగం వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ బొట్టు శివకుమార్ నూతన పాలకవర్గం తో గట్టుపల్ మండల వ్యవసాయ అధికారిని ఎం.రేవతి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు .ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తనని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిసహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సబ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శివ,నూతన పాలకవర్గ సభ్యులు అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామ సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసిన మండవ వెంకటాద్రి

- ఉపసర్పంచిగా ప్రమాణస్వీకారం చేసిన అమరుగాని వీరభద్రం గౌడ్
- గ్రామానికి ఇచ్చిన ప్రతి హామీని పాలకవర్గ సభ్యులతో అమలు చేసేందుకు కృషి చేస్తాం: సర్పంచ్ మండవ వెంకటాద్రి

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:పెన్ పహాడ్ డిసెంబర్ 22:**

మునగాల:మండలంలోని కలకోవ గ్రామా నికి చెందిన నూతన సర్పంచిగా ఎన్నికైన మండవ వెంకటాద్రి,ఉపసర్పంచ్ గా అమరగాని వీరభద్రం గౌడ్ తో పాటు 9 మంది వార్డ్ సభ్యులు సోమవారం నిర్వ హించిన ప్రమాణస్వీకారం మహోత్స వంలో భారత రాజ్యాంగ సార్వభౌమాధి కారం ప్రకారం ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ప్రమాణ స్వీకార మహో త్సవానికి విచ్చేసిన స్పెషల్ ఆఫీసర్ స్పెషల్ ఆఫీసర్ ఎండీ యాసీన్, కలకోవ గ్రామా నికి విచ్చేసి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు, పాలకవర్గం కృషి



చేయాలని వారు తెలిపారు. ఈకార్యక్ర మంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, పార్టీనాయకులు, కార్య కర్తలు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

# సాతల్లి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

ఎల్లారెడ్డి మండల పరిధిలోని సాతల్లి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం బాధ్యతలను స్వీకరించింది. గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని ప్రమాణ స్వీకారం చేసిన నూతన ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

**సాతల్లి గ్రామ నూతన పాలకవర్గ వివరాలు:**

చిత్రంలో పొందుపరిచిన వివరాల ప్రకారం సాతల్లి గ్రామ నూతన పాలకవర్గ సభ్యులు వీరే:
– సర్పంచ్: చెన్నగోని రాధా నాగరాజు ఉప సర్పంచ్: మైలారం భానుప్రసాద్ (2వ వార్డు) వార్డు సభ్యులు: నీరుడి దుర్గయ్య (వార్డు నంబర్ 1)– నీరుడి శైలజ (వార్డు నంబర్ 3) –పసుపుల గూల అనంతరావు (వార్డు నంబర్ 4)–ముల్క రవి (వార్డు నంబర్ 5)–ఎర్రబాయిల రమేష్ (వార్డు నంబర్ 6)–మంగలి రజిత (వార్డు నంబర్ 7)–జంగిటి రవి (వార్డు నంబర్ 8)ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. సాతల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజే ప్రజల పట్ల ఉన్న నమ్మకాన్ని చూపించిన సర్పంచ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది . సర్పంచిగా మొదటి రోజే బాధ్యతలు స్వీకరించిన రోజే చెక్కులు పంపిణీ చేయడం సర్పంచ్ నిబద్ధత కలిగిన నాయకత్వాన్ని తెలియజేస్తుందని గ్రామస్తులు కొనియాడారు .గ్రామ పెద్దలు, యువకులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

## - మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు సోమవారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ పాల్గొని వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించిన సర్పంచులు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అందుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో సర్పంచులు వారధిగా నిలవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా నూతన సర్పంచులు పాలన సాగించాలని ఆయన ఆకాంక్షించారు.పాల్గొన్న నాయకులు:ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, విక్రాంత్ రెడ్డి, విట్టల్ రెడ్డి , వాసు రెడ్డి, రామచంద్రారెడ్డి మరియు యువ నాయకులు శ్రీరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొన్న వేళ కార్యకర్తలు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.



# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

- సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన పంకెర్ల ప్రభాకర్

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 22:**

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి మీ అందరి సహకారంతో ముందుకెళ్తానని గట్టుప్పల్ మండల పరిధిలోని శేరిగూడెం గ్రామ నూతన సర్పంచ్ పంకర్ల ప్రభాకర్ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లతో కలిసి స్పెషల్ ఆఫీసర్ సునీత పాలకవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో సర్పంచిగా ఎన్నికైన మా అమ్మ నాన్నతోపాటు మా కుటుంబ సభ్యుల నుండే... గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమం పట్ల పూర్తిగా అవగాహన ఉందని, గతంలో గ్రామ అభివృద్ధి ఎంతగానో జరిగిందని అన్నారు. మరింత అభివృద్ధి చేయడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనను గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప సర్పంచ్ గా ముడిగే అరుణ మురళి తోపాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కర్నాటి వనజ, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# సర్పంచ్ గా బాధ్యతలు

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం, అరెగూడెం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా వడ్డే విశాల బాధ్యతలు స్వీకరించారు. ఉప సర్పంచ్‌గా బోయిన శేషగిరి , వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.



## నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన

- మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని శివనగర్ 35 డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కాండిడేట్ మేరుగు అశోక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేస్తూ రూపొందించిన క్యాలెండరను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో 35 పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి పాల్గొన్నారు.




## అరవింద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గణితమేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో విద్యార్థులు జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణిత ఉపాధ్యాయురాలు దివ్యశ్రీ నేతృత్వంలో విద్యార్థులు చక్కటి గణిత ఎగ్జిబిట్స్ ను తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించి వాటి గురించి వివరించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య ఎగ్జిబిట్స్ ను తిలకించి విద్యార్థులను అభినందించారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ ఆధునిక కాలంలో గణితం లేకుండా జీవితాన్ని ఊహించలేమని, గణితం జీవితానికి వెలుగునిచ్చే మార్గమని తెలిపారు. గణితం కేవలం సంఖ్యలు, సూత్రాలు మాత్రమే కాకుండా ఆలోచన శక్తిని, తార్కికతను, సమస్యల పరిష్కారాన్ని చూపుతోందని సూచించారు. అందుకని విద్యార్థులు గణితంలో భయపడకుండా ఆసక్తిగా నేర్చుకుంటే భవిష్యత్తు బంగారు మయమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె అశ్విని, ఏ నర్మద, అఫ్రీన్, ఏ సుస్మిత, కె గౌతమి, ఎం రమ్య, జి లీనాశ్రీ, జి బాలప్రభ, పి స్రవంతి, కె కస్తూరి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కాలేజ్‌లో గణిత దినోత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్‌లో గణిత దినోత్సవాన్ని గణిత విభాగాధిపతి డాక్టర్ టి. నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయ రిటైర్డ్ ఆచార్యులు ప్రొఫెసర్ రాజ్ గోపాల్ రావు హాజరై మాట్లాడుతూ, గణిత శాస్త్రం తార్కిక ఆలోచనను పెంపొందించే శక్తివంతమైన సాధనమని, ఆధునిక యుగంలో గణితానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గణిత విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి రంగాల్లో నైపుణ్యం సాధిస్తే మంచి భవిష్యత్ అవకాశాలు లభిస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రహమాన్, గణిత విభాగ అధ్యాపకులు డాక్టర్ అంజనరావు, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ మంజుల, భాషా భారతి విభాగ అధ్యాపకులు డాక్టర్ ఫాతిమా, డాక్టర్ జ్యోష్ణ పాల్గొన్నారు.




## మైసయ్య నగర్, ఆర్ఎస్ నగర్, జ్యోతి బసు నగర్, లెనిన్ నగర్ గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

- సిహెచ్ రంగయ్య జిల్లా కార్యదర్శి వరంగల్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా కిలో వరంగల్ మండలం ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ దీక్షలో సోమవారం మైసయ్య నగర్, ఆర్ఎస్ నగర్, జ్యోతి బసు నగర్, లెనిన్ నగర్ గుడిసెల వాసులు పాల్గొనడం జరిగింది. ఈ దీక్షలను ప్రారంభిస్తూ జిల్లా కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ ఈ గుడిసె సెంటర్లు వేసి మూడు దశాబ్దాలు కావస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం పట్టాలు ఇస్తానని కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఆయా కాలనీ లలో వాసులు ఇంటి నంబర్లు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఓటర్ గుర్తింపు కార్డులు కలిగి ఉన్నారని అయినా పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం వెనకాడుతుందని అన్నారు. ప్రతి ఎన్నికలలో వారి ఓట్లను మాత్రం దండుకుని గద్దెలు ఎక్కినంక పేద ప్రజలను పట్టించుకున్న పాపాన పోవట్లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల మాట్లాడుతూ ఇక్కడ గెలిచినటువంటి ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని పట్టాలు ఇప్పించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం




పట్టాలు ఇస్తానని మోసం చేసిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని తెలిపారు. పట్టాలు వచ్చేంతవరకు పేద ప్రజలను సమీకరించి పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ దీక్షలో వివిధ సెంటర్ల నాయకులు నాగపురి వెంకటేశ్వర్లు, ఆవుల ఉదయ్, భైరపాక భవాని, ఉసిల్ల కుమార్, జ్యోతి, కిరణ్, గణేష్, ఆరోగ్యం, రాజేష్, సంజీవరావు, బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## హెూల్డర్ నంబర్లకు బదులుగా ఇంటి యజమాని పేరుతో వ్యక్తిగత ఇంటినెంబర్లు ఇవ్వాలి

- ముంతా తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం.
- వరంగల్ నగరాభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలి.
- బల్దియా కార్యాలయం ముందు సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా.
- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం .చుక్కయ్య డిమాండ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సిపియం హనుమకొండ జిల్లా కమిటి అధ్వర్యంలో గత నెల రోజులుగా కార్పోరేషన్ డివిజన్లలో స్థానిక సమస్యలపై సిపియం బృందాలు సర్వేలు నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో వెల్లడైన సమస్యల పరిష్కారం చేయాలనీ డిమాండ్ చేస్తూ సోమవారం బల్దియా కార్యాలయం ముందు సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యమ.చుక్కయ్య మాట్లాడుతూ ...లి పాలకులకు ముందు చూపు లేని కారణంగా హనుమకొండ మహా నగరం ఎన్నడు లేని విధంగా ముంథా తుఫాన్ వర్షాలకు సముద్రాన్ని తలపించింది. ఏచిన్న వర్షానికైన జనజీవనం స్థంబించిపోతుంది. ఈ సందర్భంగా ప్రజలకు తీవ్రమైన ఆర్థిక నష్టాన్ని మిగిల్చింది. మునిగిపోయిన ఇండ్లను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. ఆర్థికంగా ఆదుకుంటామని స్వయాన ముఖ్యమంత్రి హామీలిచ్చారు. నేటికి అమలుకు నోచుకోలేదు. కొన్ని కాలనీలలో సర్వేలు జరిపారు. ఇంకా సర్వేలు కాని కాలనీలు అనేకం ఉన్నాయి. వాటిని తక్షణమే సర్వే చేపట్టాలి. రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబాలు ఆర్థికంగా ఎంతనష్టపోయారో అంత చెల్లించి ఆదుకోవాలని సిపియం డిమాండ్ చేస్తున్నది. తెగిపోయిన రోడ్లను, డివైడర్లను పునర్నిర్మాణం చేయలేదు. డ్రైనేజి, పారిశుద్ద్య, సానిటేషన్ పనులను పాక్షికంగా జరిగాయే తప్ప శాశ్వత పరిష్కారం చేపట్టలేదు. నగరం ఇలాంటి వర్షాలను తట్టుకొని ఉండాలంటే నగరంలో అండర్డైన్ సిస్టమ్ను ఏర్పాటు చేయాలి. ఈ మహానగరానికి ప్రత్యేకంగా వరద సహాయం కొరకు సియం సహాయనిధి నుండి తగిన నిధులు కేటాయించాలని సిపియం హనుమకొండ జిల్లా కమిటి స్వయంగా ముఖ్య మంత్రి గారినే అడగడం జరిగింది. నగరంలో అనేక ఏండ్లుగా గుడిసెలు వేసుకొని నివాసముంటున్న హనుమకొండ మండలంలోని ఇంజనీర్స్కాలనీ, జ్యోతిబసు నగర్ ఫేజ్-1, 2, భగత్సింగ్ నగర్, జ్యోతిరావుపూలే నగర్, ప్రగతి నగర్, నాగేంద్రనగర్, కాజీపేట మండలంలోని సూర్జిత్నగర్, యంఎన్ నగర్, హసన్పర్తి మండలంలోని పలివేల్పుల భగత్సాంగ్నగర్ తదితర పేదల కాలనీలోని ఇండ్లకు హెల్డర్ స్థానంలో ఇంటి యజమాని పేరుతో ఇంటి పన్నువేయాలి. అదే విధంగా ఈ కాలనీలలో రోడ్లు, డ్రైనేజి, మంచినీటి సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నగరంలో దోమల బెడద నుండి ప్రజలను కాపాడాలి. అందుకు కాలనీలలో డైలి ఫాగింగ్ చేయించాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా కాపాడాలి. వీధి కుక్కలు, కోతుల నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలి. చెత్త పన్నును తగ్గించాలి.అలాగే హైద్రాబాద్ తరువాత 2వ నగరంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ మహానగరానికి అభివృద్ధికి నిధులు కేటాయించి, నగరాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. లిప్రజల నుండి వచ్చిన ధరకాస్తులను, ఈ క్రింది డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని అసిస్టెంట్ కమిషనర్ అందచేయడం జరిగింది. వారు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీఇచ్చారు.డిమాండ్స్ 1. నగరంలో అనేక ఏండ్లుగా నివాసముంటున్న పేదల కాలనీలోని ఇండ్లకు "హెరీల్డర్ స్థానంలో ఇంటి యజమాని పేరుతో ఇంటి పన్నువేయాలి". 2. గుర్తించిన స్లమ్స్ లో కార్పోరేషన్ బడ్జెట్ నుండి 40% నిధులు ఖర్చు చేస్తూ, అభివృద్ధి చేయాలి. 3. పేదలు నివసించే కాలనీలలో రోడ్లు, డ్రైనేజి, మంచినీటి, విధ్యుత్ తదితర సదుపాయాలు కల్పించాలి. 4. ముంథా తుఫాన్ వరద వలన ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి. ఆస్థి నష్టం జరిగిన కుటుంబాలకు తక్షణ సహాయంగా ప్రతి కుటుంబానికి రూ. 50వేలు చెల్లించాలి. 5. నగరంలో అండర్ డ్రైనేజి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరి చేయాలి. 6. తెగిపోయిన రోడ్లు, డివైడర్స్, కరంటు స్థంబాలు, డ్రైనేజి మరమ్మతులు తక్షణమే చేపట్టాలి. 7. సిపి ఆఫీసు నుండి హనుమకొండ చౌరస్తా మీదుగా ములుగు రోడ్ వరకు రోడ్ వెడల్పు చేయాలి. అలాగే ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి. 8. కాజీపేట ఫ్లైఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తిచేయాలి. 9. దర్గా నుండి హంటర్ రోడ్కు వెళ్లే 150 ఫీట్ల రోడ్కు నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంబించాలి. 10. నోటిఫైడ్ స్లమ్స్ అభివృద్దికి నిధులు కేటాయించాలి. ఇంజనీర్స్ కాలనీ, సమ్మయ్యనగర్, పలివేల్పుల భగత్ సింగ్ నగర్, యంఎన్ నగర్, పెద్దమ్మగడ్డ జ్యోతిబసునగర్ ఫేజ్-1, 2, కోమల్లకుంట భగత్సింగ్ నగర్, ప్రగతినగర్, నాగేంద్ర నగర్, గోపాలపురం, సరస్వతినగర్, సంతోషిమాత నగర్ తదితర కాలనీలు ముపుకు గురికాకుండా అభివృద్ధి చేయాలి. 11. గత 5 సంఎలుగా పేదలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్న కోట చెరువు, పిఎఫ్ ఆఫీసు సెంటర్, 964 సర్వేనెంబర్, గోపాలపురం, చేపలకేంద్రం, పెగడపెల్లి రింగ్డ్ తదితర ప్రాంతాలలో కరంటు మీటర్లు, మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, దోమల నివారణ తదితర చర్యలు చేపట్టాలి. వీరికి ఇంటి నెంబర్ లు ఇచ్చి కార్పోరేషన్ వారు పన్నులు వసూలు చేయాలి. 12. ప్రభుత్వ భూములను భూకబ్జాదారుల కాపాడి, పేదలకు పంచాలి. 13. ప్రభుత్వ భూములు, "కుడా" భూములను కాపాడి, ప్రభుత్వ కార్యాలయాలకు, భవిష్యత్ ప్రజా అవసరాలకు ఉపయోగించాలి. 14. ప్రతి కార్పోరేషన్ డివిజన్ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ (వెజ్ మెట్) మార్కెట్స్ నిర్మిం చాలి. 15. రాంపూర్ చెత్తడంపింగ్ యార్డు ఎత్తివేయాలి. ప్రజారోగ్య రక్షణ చర్యలు చేపట్టాలి. 16. ముంథా తుఫాన్ భగత్సింగ్ నగర్ కాలనీ మొత్తం నీటమునిగింది. నష్టపరిహారం 40% మందికి మాత్రమే ఇచారు, మిగతా వారికి కూడా ఇవ్వాలి. 17. వరంగల్ మహానగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల చక్రపాణి, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, డి.తిరుపతి, లఖేల్ దీప, ఓరుగంటి సాంబయ్య, గాదె రమేష్, ఆలకుంట యాకయ్య, రాజేందర్, కుక్కమూడి రవీందర్, అనిత, ఇంజపెల్లి రాజు, ఎం.రమాదేవి, సారంగపాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా ప్రమాణ స్వీకారం చేసిన శీలం వెంకటలక్ష్మి

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సర్పంచిగా గెలుపొంది నూతన గ్రామ పంచాయతీ సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం చేసినారు.. మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా తెలుగుదేశం పార్టీ మద్దినేని మహేష్ (10వ వార్డు )ప్రమాణ స్వీకారం చేసినారు.... 1)వార్డు చింతమల్ల సింధు,2)వార్డు కూరుకుల ప్రమీల,3) వార్డు తోట బాను ,4)వార్డు సోడే పొంగు ఈశ్వరి, 5)వార్డు కొల్లి అన్నపూర్ణ,6)వార్డు రేపాకూల రాంబాయి,7)వార్డు లింగం ఎలమంద,8)వార్డు వంగవీటి పవన్,9) వార్డు సామల కోటేశ్వరరావు,10)వార్డు మద్దినేని మహేశ్వరరావు, 11)వార్డు కాసాని వెంకటమ్మ,12)వార్డు రాయపూడి రోహినాథ్, 13)వార్డు కోడి రెక్క వినోద్, 14)వార్డు మేకల సుప్రజ,ఈ వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేసినారు.. .ఇప్పటి వరకు ప్రత్యేక అధికారులతో గ్రామపంచాయతీ ల్లో పాలన కొనసాగింది.సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు వార్డు మెంబర్లతో అధికారులు ఎంపీడీఓ ఎర్రయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు.త్రాగునీరు, పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ప్రచార సమయంలో ప్రజలు అనేక సమస్యలను తమ దృష్టి కి తీసుకొచ్చారని వాటన్నింటికి పరిష్కారం చూపుతామని నూతన సర్పంచ్ లు తెలిపారు.ప్రభుత్వం కూడా గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం



నిధులు విడుదల చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, టౌన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య, సిపిఎం సీనియర్ నాయకుడు ఏటుకూరు రామారావు, వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కనుమర్లపూడి రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు సీతారాం బాబు, కోనేరు కిషోర్, పాలుగోన్నారు

## మరోమారు మాట నిలబెట్టుకున్న - మంత్రి పొంగులేటి

- జర్నలిస్టుల హక్కులకు కార్యాచరణ రూపం
- 48 గంటల్లోనే అక్రిడిటేషన్లపై జీవో జారీ

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 22:

మాట ఇచ్చిన వెంటనే కార్యాచరణకు దిగడం, ప్రకటించిన హామీని ఆలస్యం లేకుండా అమలు చేయడం ఇదే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలనా శైలి అని మరోమారు రుజువైంది. ఖమ్మం జిల్లా మహాసభ వేదికగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ పొందేందుకు అవసరమైన విధివిధానాలపై పది రోజుల్లో జీవో జారీ చేస్తాం అని ప్రకటించిన మంత్రి ఆ మాటకు మరింత విలువ చేకూర్చుతూ 48 గంటలు గడవక ముందే జీవోను విడుదల చేయించారు. ఈ వేగవంతమైన నిర్ణయం జర్నలిస్టుల హక్కుల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు, మీడియాపై ఉన్న గౌరవానికి స్పష్టమైన నిదర్శనంగా నిలిచింది. ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ అంశానికి స్పష్టత రావడంతో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.మంత్రి పొంగులేటి ఇచ్చిన హామీ మాటలకే పరిమితం కాకుండా విధానాలుగా మారడంపై జర్నలిస్టు సంఘాల బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాట చర్య మధ్య అంతరం లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్న మంత్రి తీరు ప్రశంసనీయం. ఇది జర్నలిస్టుల భవిష్యత్తుకు భరోసా" అని వారు వ్యాఖ్యానించారు. మీడియా సంక్షేమాన్ని పాలనా అజెండాలో ముందువరుసలో ఉంచుతూ, సమస్యలకు పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ నిర్ణయంతో మరోమారు జర్నలిస్టుల విశ్వాసాన్ని సంపాదించుకున్నారు.

# చక్రవర్తి సుపరిచితుడే జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉద్యమించండి

- సీపీఐ జాతీయ నేత పువ్వాడ నాగేశ్వరరావు
- జర్నలిస్టు పురోగతివాద ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు అవసరం
- టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్- 2843) జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 22:**

జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఉద్యమాత్మకంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, ఈ పోరాటంలో భవిష్యత్తులో తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని సీపీఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్%-% 2843) జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణలు తమ నాయకులతో పువ్వాడ నాగేశ్వర రావును వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ నేత పువ్వాడ నాగేశ్వరరావు కొత్తగా ఎన్నిక కాబడ్డ ఖమ్మం జిల్లా టీడబ్ల్యూజెఎఫ్ (-2843) జిల్లా నాయకత్వానికి అభినంద నలు, శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు పురోగతివాద ఉద్యమాలు అత్యంత కీలకమని, సంఘటిత పోరాటాల ద్వారానే శాశ్వత పరిష్కారాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. వృత్తిలో భద్రత, అక్రెడిటేషన్, ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాలు వంటి అంశాలను నిర్లక్ష్యం చేయరాదని, వీటిపై నిరంతరంగా ఉద్యమాలు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా బలంగా ఉంటేనే సమాజం సజావుగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ పురోగతివాద దిశలో కార్యాచరణ రూపొందించి, అక్రెడిటేషన్, సంక్షేమ పథకాలు, వృత్తి భద్రత, ఇళ్ల స్థలాలు వంటి అంశాలపై క్రమబద్ధమైన ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. 'చక్రవర్తి సుపరిచితుడే' అంటూ పువ్వాడ నాగేశ్వరరావు వ్యక్తం చేసిన ఆత్మీయత



తమకు మరింత ఉత్సాహం, ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తికి పూర్తి భరోసా ఇస్తూ, జర్నలిస్టుల హక్కుల పోరాటంలో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని పునరుద్ఘాటించారు. అవసరమైన ప్రతి వేదికపై జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావిస్తానని, భావజాల భేదాలు పక్కనపెట్టి జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటానికి సీపీఐ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్%-% 2843) జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వర రావు, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, కార్యవర్గ సభ్యులు అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందరబోయిన నాగకృష్ణ, సుదగాని కరుణాకర్, పొదిలాపు సంతోష్, ఎలుగోటి వెంకట్, గంటేల కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మల్లెల శిల్పా, నాయిని స్వాతి, వంగ పుంగమ గౌడ్, చిన్నంశెట్టి రాంబాబు, మామిడాల వీరబాబు, షేక్ సోందుమియా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ భేటీ జర్నలిస్టు ఉద్యమాలకు కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా, ఉద్యమాత్మకంగా ముందుకు సాగుతామని టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) నేతలు స్పష్టం చేశారు.

# భగవాన్ మహావీర్ ట్రస్ట్ వారి సౌజన్యంతో దివ్యాంగులకు

- ఉచిత కుచుమ కాలు ఆర్టిఫిషియల్ లింబ్ పంపిణీ శిబిరం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పరికిపండ్ల నరహరి,ఐఏఎస్ స్థాపించిన ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, భగవాన్ మహావీర్ ట్రస్ట్ వారి సౌజన్యంతో దివ్యాంగుల కోసం ఉచిత కృత్రిమ కాలు (ఆర్టిఫిషియల్ లింబ్) పంపిణీ శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరం డిసెంబర్ 27, 28, 2025 తేదీలలో వరంగల్‌లో కొత్తవాడ, ఎం.వి. కాలనీ, పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ప్రాంగణంలో జరగనుంది. ప్రమాదాలు, వ్యాధులు లేదా ఇతర కారణాల వల్ల కాలు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న దివ్యాంగులకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన దివ్యాంగులకు పూర్తిగా ఉచితంగా నాణ్యమైన కృత్రిమ కాళ్లు అమర్చనున్నారు. ఆలయ ఫౌండేషన్ విద్య, వైద్య ఉపాధి రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో సేవాభావంతో ముందుకు సాగుతోందని తెలిపారు. దివ్యాంగులు స్వతంత్రంగా జీవించేందుకు, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఈ తరహా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆలయ ఫౌండేషన్ సభ్యులు సీఈవో రమేష్ బాబు,అడిషనల్ సీఈఓ రాజేంద్ర కుమార్, డిప్యూటీ సీఈఓ కీర్తి నాగార్జున, మట్ట రాజు, పరికిపండ్ల వేణు, గాజుల్లా సంపత్, కుసుమ సతీష్ బాబు, ముంద్రాతి వెంకటేశ్వర్లు, మంత్రి లింగమూర్తి, ఎలగం చిన్న కొమురయ్య. పేర్కొన్నారు. ఈ శిబిరానికి వరంగల్ నగరం తో పాటు పరిసర ప్రాంతాల నుంచి అర్హులైన



దివ్యాంగులు పాల్గొనవచ్చని, ముందస్తు నమోదు తప్పనిసరి అని నిర్వాహకులు తెలిపారు. నమోదు ఇతర వివరాల కోసం 9490133650, 9885981959, 9949446802, 7095915728 నంబర్లను సంప్రదించాలని కోరారు. సమాజంలోని దివ్యాంగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ జీవితాల్లో కొత్త వెలుగు నింపుకోవాలని ఆలయ ఫౌండేషన్ విజ్ఞప్తి చేసింది.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ -22:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు పండ్లు సరఫరా చేసే సరఫరాదారులు 2024-25 సంవత్సరం నుంచి పండ్లు అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని, పాత రేట్లు తమపై బాగా భారం పడుతుందని, ఈ అంశాన్ని పరిశీలించి ధరలు పెంచి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొణిజెర్ల మండలం బొట్లకుంట గ్రామానికి చెందిన రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పక్కన చెరువు వరద పంట పొలాలపై వస్తుందని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మున్నేరు నది పరివాహక ప్రాంత ప్రజలు రంగనాయకుల గుట్ట వద్ద మున్నేరు నదిపై ఉన్న చెక్ డాం తొలగించుట, ప్రకాష్ నగర్ బ్రిడ్జి దగ్గర ఉన్న చెక్ డాం ఎత్తు తగ్గించుటకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగం అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సత్తుపల్లి మండలం కొమ్మేపల్లి గ్రామానికి చెందిన గుర్రాల తేజోరమ్మ తనకు పునరావాసం చట్టం క్రింద సర్వే నెంబర్ 175 నందు ప్లాట్ నెంబర్ 191 కేటాయించారని, అక్కడ ఒక్కదాన్నే ఉండటానికి భయం



వేస్తుందని, సమీపంలో మద్యం షాపు ఉండటం వల్ల రాత్రి బాగా ఇబ్బంది అవుతుందని, తనకు మరో ఫ్లాట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ సత్తుపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ తరపున కూసుమంచి మండలం కూసుమంచి గ్రామం నందు రైతులకు ఎరువులు సరఫరా చేయుటకు మార్క్ఫెడ్ పంపే జాబితాలో తమ పేరును పంపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వార్డు సభ్యులను సన్మానించిన పసుపులేటి శ్రీలత

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ రెండవ వార్డు మెంబర్ కూరాకుల ప్రమీల నాగేశ్వరరావు ను కాంగ్రెస్ మండల మహిళా నాయకురాలు పసుపులేటి శ్రీలత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం శాలువా తో సత్కరించారు. ఈసందర్భంగా శ్రీలత మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి లో వార్డు సభ్యులది కీలకపాత్ర అన్నారు. మీమీద నమ్మకం తో గెలిపించిన వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయాలని శ్రీలత సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిలకల సీతారావమ్మ నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ చిట్టెంచెట్టి రాంబాబు,మాజీ వార్డ్ సభ్యులు కూరాకుల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు గుండా బ్రహ్మం,రంగు భాస్కర్ ,సీతారామ్ సింగ్,యూత్ నాయకులు కురాకుల సంపత్,వినోద్,కాటూరి వెంకటేశ్వర్లు,చిన్నపొంగు శ్రీకాంత్, గంటల వీరాచారి,దాసోజు దిలీప్,గూటి తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.



# బోదల బండ సర్పంచుగా కట్టెకోల నాగార్జున ప్రమాణస్వీకారం

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బోదులబండ లో నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎంపీడీవో ఎర్రయ్య హాజరై గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచ్ గా కట్టెకోల నాగార్జున ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్దే పాలకవర్గం ప్రధాన లక్ష్యం అని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగుతామన్నారు.



# అయ్యప్ప సుమాంజలి

- అయ్యప్ప స్వామి దీక్ష నియమావళి పుస్తక ఆవిష్కరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం స్థానిక పాపయ్యపేట చమన్లో గల మణికంఠ హెూటల్ నందు ఇది నియమావళి ఆరవ ప్రచురణ పుస్తకం స్వాములు గురుస్వాములు అందరి చేతుల మీదుగా పుస్తకం ఆవిష్కరించడం జరిగింది ఈ యొక్క బుక్ రిలీజ్ చేస్తూ అయ్యప్ప సుమాంజలి అధ్యక్షుడు గందె నవీన్ మాట్లాడుతూ స్వాములకు అయ్యప్ప దీక్ష గురించి నియమావళి గురించి ఎలా పాటించాలి ఎలా ఉండాలని ప్రతి ఒక్క భక్తులకు అయ్యప్పలకు అందుబాటులో ఉండేటట్టుగా ఈ పుస్తకాన్ని ప్రచురణ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అధ్యక్షులు ఆవురుపెల్లి శ్రీకాంత్ గురు స్వామి శబరిమల అయ్యప్ప సేవా సమాజం గౌరవ అధ్యక్షులు అక్కినపల్లి అంజయ్య శబరిమల అయ్యప్ప సేవా సమాజం పరపతి సంఘం అధ్యక్షులు గందె నవీన్ కుమార్ గురు స్వామి, పెండ్లి రాజు గోపిశెట్టి కరుణాకర్, కోకా చలపతిరావు గురుస్వామి, మురికి కరుణాకర్, శ్రీరాముల సురేష్, యాద మురళి గురుస్వామి, తదితరుల పాల్గొన్నారు.




# శ్రీ భద్రకాళి దేవాలయ ధర్మకర్త తోపునూరు వీరన్న కు అవార్డు వచ్చిన సందర్భంగా

- శాలువాతో సత్కరించిన కమిషనర్ ప్రధాన అర్చకులు దేవాలయ కమిటీ సభ్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నుండి వరంగల్ వాసవి క్లబ్ అధ్యక్షుడు తొనుపునూరి వీరన్న కి అవార్డు వచ్చిన సందర్భంగా భద్రకాళి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత ఆధ్వర్యంలో అర్చకులు భద్రకాళి శేషు ధర్మకర్తలు శ్రవణ్ కుమార్ రెడ్డి ఓరుగంటి పూర్ణచందర్, మోత్కూరి మయూరి రామేశ్వరరావులు సూపరింటెండెంట్ క్రాంతి కుమార్, సీనియర్ అసిస్టెంట్ హరినాథ్ ఆధ్వర్యంలో సన్మానం చేసినారు మరిన్ని ఉన్నతమైన పదవులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.



# అయ్యప్ప శరణు ఘోష తో ప్రతిధ్వనించిన శివనగర్ రామాలయం

- ఉమామహేశ్వర్ గురుస్వామి సారధ్యంలో వైభవంగా పడిపూజ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అయ్యప్ప శరణు ఘోషతో శివనగర్ సీతారామచంద్రస్వామి దేవాలయం(రామాలయం) ప్రతిధ్వనించింది. సోమవారం 34 డివిజన్ శివనగర్ రామాలయంలో హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి నిర్వా హకులు బత్తిని సతీష్ గౌడ్, బత్తుల సత్యం ఆధ్వర్యంలో పడిపూజ మహా అన్న ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. ఉమామహేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఉమామహేశ్వర గురుస్వామి నేత్రుత్వంలో అయ్యప్ప స్వామి అభిషేకం కన్నుల పండుగగా కొనసాగింది. పడిపూజ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి హాజరై పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప శరణు ఘోషలో కరుణాకర్, కన్నయ్య, ఎల్లా గౌడ్ నేతృత్వంలో అయ్యప్ప భజనలు ఘనంగా కొనసాగాయి. అనంతరం అన్న ప్రసాద విత రణ (బిక్ష) కొనసాగింది. కార్యక్రమంలో గురుస్వాములు రాజు గురు మల్యాల రాజేశ్వర్,అంకం రవి టౌటం మధు బైరీ శ్యామ్ సుందర్, వక్కల రాజు, స్వాములు, బోడకుంట్ల కృష్ణ, అంకం శ్రీనివాస్, బత్తుల సత్యం లతోపాటు భారీగా అయ్యప్ప స్వాములు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రధాన కార్యదర్శి మంచాల కృష్ణమూర్తి పాల్గొని అయ్యప్ప స్వామి కటాక్ష వీక్షణాలకు పాత్రులైనారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శ్రీనివాసరామానుజన్ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తి ని కొనసాగించాలి అని కోరారు. అదేవిధంగా 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో రవిందర్ మరియు అధ్యాపక మరియు అధ్యాపకేతారా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కమిషనరేట్‌లో ఘనంగా కాకా వెంకటస్వామి వర్ధంతి వేడుకలు

## - సేవ, క్రమశిక్షణ, నైతికతకు జి. వెంకటస్వామి జీవితం ఆదర్శం : అదనపు డీసీపీ కె. శ్రీనివాస్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 22 :**

మాజీ కేంద్ర మంత్రి, కాకా జి. వెంకటస్వామి వర్ధంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి వెంకటస్వామి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ సేవ, క్రమశిక్షణ, నైతికతకు వెంకటస్వామి జీవితం నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా సేవలందించిన ఆయన, దళితులు, బడుగు వర్గాలు, అణగారిన ప్రజల అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం లక్ష్యంగా సాగిన వెంకటస్వామి పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్ తరాలకు ఆయన ఆశయాలను చేరవేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్,



పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్,శేఖర్, మల్లేశం, సూపరింటెండెంట్లు ఇంద్రసేన, సందీప్, సంధ్య, తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకటస్వామి సేవలను స్మరించారు.

# చంద్రగిరి గ్రామ సర్పంచ్ పాలకవర్గం నూతన ప్రమాణ స్వీకారం మహోత్సవం

## - ప్రత్యేక సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన బీసీ సాధారిత సంఘం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామపంచాయతీ నూతన ప్రమాణ స్వీకారం మహోత్సవం జరిగింది గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ కార్యదర్శి ఆధ్వర్యంలో నూతన గ్రామ పాలకవర్గకి సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు సర్పంచ్ గా ముత్త సంజన మహేష్ ప్రమాణ స్వీకారం చేయించి ఉపసర్పంచ్ ఇర్నాల రాజు ను మరియు తదుపరి వార్డ్ సభ్యులు 1 వార్డు పూసల సంతోష్ 2 వార్డు ఎడెల్లి మరియా 3 వార్డు బూర శంకరవ్వ 4 వార్డు ముద్దంగుల అంజయ్య 6 వార్డు ఎడెల్లి లక్ష్మి 7 వార్డు ఎడెల్లి సుదర్శన్ 8 వార్డు ఎస్ కే ఇబ్రహీం చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్న ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకొని పూర్తిస్థాయిలో సహకారం చేస్తానని తెలిపారు పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..





# గోపాల్ రావుపల్లి సర్పంచ్ గా నూతన ప్రమాణ స్వీకారం మహోత్సవం

**కరీంనగర్ ప్రతినిది. నీలగిరి వార్త**

చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గోపాల్ రావు పల్లి గ్రామపంచాయతీ నూతన ప్రమాణ స్వీకారం మహోత్సవం గోపాల్ పల్లి గ్రామంలో గ్రామ సెక్రెటరీ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నూతన గ్రామ పాలకవర్గకి సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు, మొదటగా గ్రామ సర్పంచిగా గుండెల్లి పద్మ- మల్లేశం ప్రమాణస్వీకారం చేపించి, ఉప సర్పంచ్ రాసురి సంజీవ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించి తదుపరి వార్డ్ మెంబర్లను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండెల్లి పద్మ మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్న ప్రజలతో నిర్ణయాలు తీసుకొని ప్రజలకు పూర్తిస్థాయిలో సహకారం చేస్తానని మాట్లాడారు, పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలకు కృతజ్ఞత తెలియజేశారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



# వేములవాడ ఏఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన రుత్విక్ సాయి ఐపీఎస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో సోమవారం రోజున వేములవాడ ఏఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ని మర్యాద పూర్వకంగా కలసిన ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్ వేములవాడ పట్టణ సీఐ లు ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.




# విద్య విప్లవం కార్మెల్ - జిఎం రాధాకృష్ణ

## - కార్పొరేట్ యుగంలో సోషల్ సర్వీస్ అందిస్తున్నాం - జే.వి.ఆర్. రెక్స్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం లోని కార్మెల్ పాఠశాల డైరెక్టర్ జే.వీ.ఆర్ రెక్స్, ఫాదర్ పయసు, సాఫిన్, జిజొల అధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కేంద్రంగా జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పాల్గొన్నారు. జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ గణితం అంటేనే జీవితం అని జీవితంలో ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పరిష్కారం లేని సమస్య లేదని విద్యార్థిని విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. కార్మెల్ అకాడమీ వారికి సింగరేణి సంస్థ ఒక్కప్పుడు భూమి కేటాయించిందని అలా కోల్ బెల్ట్ వ్యాప్తంగా విద్యాలయాలు, మందిరాలు, దుకాణదారులు అలా చాలామందికి ఇచ్చిన విషయం చెప్పారు. అలా నిర్మాణం చెందిన పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన ఘనమైన చరిత్ర కార్మెల్ అకాడమీకి ఉందని అన్నారు. కార్మెల్ అకాడమీ మొదలుపెట్టిన అక్షర యజ్ఞం నేడు విద్యా విప్లవం సృష్టించడం జరిగిందని గ్రామీణ ప్రాంతాల వారికి విద్య అందించే ప్రయత్నంగా అధునాతన సౌకర్యాలతో డిగ్రీ కళాశాల నిర్మించి అమ్మాయిలకు హాస్టల్ సదుపాయం అందుబాటులోకి తేవటం అభినందించాల్సిన విషయం అన్నారు. పరిగెడుతున్న ప్రపంచంతో పోటీ పడేందుకు నగరాల్లో అందుబాటులో ఉన్న నూతన కార్పొరేట్ కోర్సులను ఓ మహా యజ్ఞంల ఇక్కడ ప్రవేశపెట్టడం గర్వించదగ్గ సాహసోపేతమైన నిర్ణయం అని




అన్నారు. తన కుమారుడు ఇదే పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను గుర్తు చేస్తూ ప్రతి రోజు పాఠశాల వద్ద దింపిన సందర్భాలను రాధాకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కిరణ్, అమర్, కృష్ణ, విజయరాణి, బాలస్వామి, కుమార్ స్వామి, సుగుణ విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి

## - విధుల్లో పారదర్శకత పాటించాలి

## - ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్22 :**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ ను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్ కేసులు వివరాలు, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ సంధ్యారాణి ని అడిగి తెలుసుకున్నారు. డీసీపీ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మహిళా సిబ్బందిని అన్ని డ్యూటీ లు చేసే విధంగా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్ఐ సంధ్య రాణి ఉన్నారు.




# రేపల్లెవాడలో 'హ్యాట్రిక్' విజయం: సర్పంచ్‌గా వనిత సాయిరాం ప్రమాణ స్వీకారం

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో ఒకే కుటుంబం వరుసగా రెండోసారి విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించింది. సోమవారం రేపల్లెవాడ గ్రామ సర్పంచ్‌గా వనిత సాయిరాం ప్రత్యేక అధికారి సమక్షంలో అత్యంత వైభవంగా ప్రమాణ స్వీకారం చేశారు.

**దశాబ్ద కాలపు సేవకు దక్కిన గుర్తింపు:**

గత పదేళ్లుగా రేపల్లెవాడ గ్రామ అభివృద్ధిలో వనిత సాయిరాం దంపతులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ దంపతులపై ఉన్న నమ్మకంతో గ్రామ ప్రజలు వరుసగా మూడోసారి వీరికి పట్టం కట్టడం విశేషం. -మొదటిసారి: సాయిరాం ఉప సర్పంచ్‌గా సేవలు అందించారు.
-రెండవసారి: సాయిరాం సర్పంచ్‌గా ఏకగ్రీవంగాఎన్నికై గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. -మూడవసారి: ఇప్పుడు వారి ధర్మపత్ని వనిత సాయిరాం సర్పంచ్‌గా ఘన విజయం సాధించి 'హ్యాట్రిక్' పూర్తి చేశారు. చారిత్రాత్మక విజయంపై సర్వత్రా హర్షం:
ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు వరుసగా మూడు పర్యాయాలు అధికారంలోకి రావడం నియోజకవర్గంలోనే చర్చనీయాంశంగా మారింది. ఇది కేవలం రాజకీయ విజయం మాత్రమే కాదని, ఆ కుటుంబం గ్రామ ప్రజలకు అందించిన నిరంతర సేవలకు దక్కిన ప్రతిఫలమని స్థానికులు కొనియాడుతున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం వనిత సాయిరాం మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో మూడోసారి అవకాశం కల్పించిన గ్రామస్తులకు రుణపడి ఉంటామని, రాబోయే ఐదేళ్లలో రేపల్లెవాడను మండలంలోనే ఆదర్శ గ్రామంగా



తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ వనిత సాయిరాం గ్రామస్తులందరికీ పాదాభివందనాలు చేస్తున్నామని వనిత సాయిరాం కృతజ్ఞతలు తెలిపారు.

# కాకా వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం లోని సింగరేణి మనో వికాస్ పాఠశాలలో కాకా వెంకటస్వామి 11వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ నాయకుల అధ్వర్యంలో స్వర్గీయ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు నాయకులు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నేత సోతుకు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ వెంకటస్వామి పేద ప్రజల మనిషి అని నిరుపేదల కోసం పరితపించే గొప్ప నాయకుడు కాకా అని అన్నారు. గూడు నీడ లేని పేదల కోసం పోరాటాలు చేసి కత్తి పోట్లు, బులెట్ గాయాలు తగిలిన లెక్కచేయకుండా వేలాది కుటుంబాలకు ఆశ్రయం కల్పించిన త్యాగశీలి వెంకటస్వామి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఆకారం రమేష్, సోతుకు ఉదయ్, ఎండి సుకూర్, మంకు రమేష్, ఎర్ర రాజు, మంద తిరుమల్ రెడ్డి, ఎండి ఇసాక్, దుర్గం ప్రభాకర్, రాకం సంతోష్, మహంతు అర్జున్, మాయ తిరుపతి, నీరటి వెంకటేష్, వడ్లూరి సునీల్, కుమార్, సట్ల



సంతోష్ గౌడ్, ముడారపు శేఖర్, దుర్గం ప్రభాకర్, తుంగ పిండి రాజేష్, విజయ్, సోతుకు రాజయ్య, చిప్పకుర్తి శశిధర్, కొలిపాక సదానందం, సామ్యూల్, సురేందర్, విజయ్, మెండ భాస్కర్, లక్ష్మణ్, రాజేష్, రేగుల శ్రీనివాస్, వెంకటాద్రి, రమేష్, శ్రీధర్, సూరజ్, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు..

# చినూర్ సర్పంచ్‌గా మురళి గౌడ్ ప్రమాణ స్వీకారం

- గ్రామ సమగ్రఅభివృద్దేలక్ష్యం.
- ఏలాంటి అంగు ఆర్భాటాలకు పోకుండా ప్రజల కోసమై ముందుకు సాగుతాను.

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

నాగిరెడ్డిపేట్ మండలంలోని చినూర్ గ్రామ సర్పంచ్‌గా మురళి గౌడ్ సోమవారం అత్యంత వైభవంగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు.ఎమ్మెల్యే అండతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం: ఈ సందర్భంగా సర్పంచ్ మురళి గౌడ్ మాట్లాడుతూ.. తన గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారి పూర్తి సహకారంతో చినూర్ గ్రామాన్ని మండలంలోనే అగ్రగామిగా నిలబెడతానని ధీమా వ్యక్తం చేశారు.

**అభివృద్ధి ప్రణాళికలు:**

–సమగ్ర అభివృద్ధి: రాబోయే ఐదేళ్లలో గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.– మౌలిక సదుపాయాలు: ప్రతి ఇంటికీ తాగునీరు, మెరుగైన మురుగునీటి వ్యవస్థ (డ్రైనేజీ), మరియు వీధి దీపాల వంటి



మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.– ప్రజా సంక్షేమం: ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకూ చేరేలా నిరంతరం శ్రమిస్తానని, గ్రామాభివృద్ధిలో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు చినూర్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మురళి గౌడ్ ని శాలు వాలతో ఘనంగా సత్కరించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# జప్తి జానకంపల్లి ప్రగతి పథమే నా లక్ష్యం - నూతన సర్పంచ్ వర్షిణి ధీమా

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

నాగిరెడ్డిపేట్ మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామ నూతన సర్పంచ్‌గా వర్షిణి సోమవారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన ఆమెకు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

**అద్భుతమైన అభివృద్ధికి అడుగులు:**

ఈ సందర్భంగా సర్పంచ్ వర్షిణి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన జప్తి జానకంపల్లి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అద్భుతంగా అభివృద్ధి చేసి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

**అభివృద్ధి ప్రణాళికలు:**

– మౌలిక వసతులు: గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.– ప్రజా సమస్యలు: వార్డుల వారీగా సమస్యలను గుర్తించి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.– సమిష్టి కృషితో ప్రగతి: వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజల సహకారంతో జప్తి జానకంపల్లి రూపురేఖలు మారుస్తానని ధీమా వ్యక్తం చేశారు.ఈ అభినందన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ వర్షిణిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



# వన్నారం ఉపసర్పంచిగా బండారి లక్ష్మణ్ నేత ప్రమాణ స్వీకారం

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వన్నారం గ్రామ ఉప సర్పంచ్ గా బండారి లక్ష్మణ్ నేత ప్రమాణస్వీకారం జరిగింది. ఎలాంటి అభివృద్ధి లేకుండా కొన్ని సంవత్సరాలు గా ఉంది,వన్నారం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీకి చెందిన బండారి లక్ష్మణ్ నేత గ్రామ సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తిగా గ్రామ ప్రజలు గుర్తించి ఉప సర్పంచ్ గాఏకగ్రీవంగా, ఎన్నుకున్నారు. గ్రామంలో తాగునీరు కొరత, రోడ్ల దుస్థితి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తాను. గ్రామ సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన అని ప్రజలకు తెలియజేశారు బండారిలక్ష్మణ్ నేతకాని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించి గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా ఎన్నికయ్యాడు. వన్నారం గ్రామంలో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాను, అని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.



# నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో - పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

- నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నూతన సర్పంచ్
- పాలకవర్గ ప్రమాణస్వీకారలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కోనరావుపేట మండలం మామిడిపల్లి బావుసాయిపేట గ్రామాల్లో లో కొలువు తీరిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా చందుర్తి మండలం అనంతపల్లి గ్రామ సర్పంచ్ పాలకవర్గం కి నియోజకవర్గం పరిధిలో నూతన పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు.







# బొల్లారం అభివృద్ధికి నడుం బిగించిన ప్రభు గౌడ్ - ఘనంగా సర్పంచ్ ప్రమాణ స్వీకారం

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి (బొల్లారం):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం గ్రామ సర్పంచ్‌గా ప్రభు గౌడ్ సోమవారం అత్యంత వైభవంగా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన ఆయన, ఈరోజు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.

**గ్రామస్తుల సహకారంతో ఆదర్శ బొల్లారం:**

ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభు గౌడ్ మాట్లాడుతూ.. తనపై అపారమైన నమ్మకం ఉంచి, భారీ మెజారిటీతో గెలిపించిన బొల్లారం గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. గ్రామస్తులందరి సహకారంతో, అందరినీ కలుపుకుని పోతూ బొల్లారం గ్రామాన్ని మండలంలోనే ఒక అద్భుతమైన మరియు ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

**అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి:**

– గ్రామంలోని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. – తాగునీరు, డ్రైనేజీ, మరియు వీధి దీపాల వంటి మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకుండా పనిచేస్తానని పేర్కొన్నారు.– ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకమైన పాలన అందిస్తానని ప్రజలకు మాట ఇచ్చారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రామ నాయకులు, యువకులు మరియు మహిళలు ప్రభు గౌడ్‌ను పూల మాలలు మరియు శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# వట్టిమల్ల సర్పంచ్ పాలకవర్గం నూతన ప్రమాణ స్వీకారం మహోత్సవం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామపంచాయతీ నూతన ప్రమాణ స్వీకారం మహోత్సవం జరిగింది గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ సాగర్ కార్యదర్శి ఆధ్వర్యంలో నూతన గ్రామ పాలకవర్గకి సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు, సర్పంచ్ గా గుండా వెంకటేష్ ప్రమాణ స్వీకారం చేయించి ఉపసర్పంచ్ గంగారం సంపత్ ను మరియు తదుపరి వార్డ్ సభ్యులు 1వ వార్డ్ గొల్లపల్లి మాధవి 2వ వార్డ్ లక్కం రఘు 3 వవార్డ్ లక్కం లలిత 4వ వార్డ్ కొమ్ము తిరుపతి 5వ వార్డ్ వరాల జ్యోతి 7 వవార్డ్ లక్కం శ్రీనివాస్ 8 వ వార్డ్ జెట్టి హన్మాండ్ల ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండా వెంకటేశ్ మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్న ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకొని ప్రజలకు పూర్తిస్థాయిలో సహకారం చేస్తానని మాట్లాడారు, పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలకు కృతజ్ఞత తెలియజేశారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# జాతీయ మాల మహానాడు అధ్వర్యంలో కాకా వర్ధంతి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కేంద్రంగా మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ కాకా గడ్డం వెంకటస్వామి వర్ధంతి జాతీయ మాల మహానాడు నాయకులు అధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దాసరి రామన్న, గజెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ నిజాం పాలనలో నిర్బంధం నుండి పోరు మార్గం ఎంచుకున్న పాల బుగ్గల వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఏర్పాటు వరకు చేసిన సేవలు ఆదర్శప్రాయం అని అన్నారు. కాంగ్రెస్ యువజన సంఘం నేత నుండి కేంద్ర మంత్రి ఢిల్లీ వరకు సాగిన కాకా రాజకీయ ప్రయాణం అమోఘమైన చరిత్ర సృష్టించిందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాటతో అట్టడగు వర్గాలకు విద్యను అందించిన విద్య విప్లవం గడ్డం కుటుంబం అని అన్నారు. సికింద్రాబాద్ నుండి మహారాష్ట్ర వరకు కాక చేసిన రైలు ప్రయాణం కావచ్చు బెల్లంపల్లి, మందమర్రి, గోదావరిఖని, జన్నారం వంటి ప్రాంతాలతో కాకాకు ప్రత్యేక అనుబంధం ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాకా పోరాటంలో సింగరేణి తల్లితో ఉన్న పేగుబంధం కారణంగా ఈ ప్రాంత ప్రజల కోసం అనేక సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బంద రవి, పానుగంటి లక్ష్మణ్, గడ్డం అనిల్ అన్వేష్, కంది రాజేష్, బోగే కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



# తెలంగాణ పంచాయతీ రాజ్ రాష్ట్ర డైరెక్టర్ గుమ్మడి సమ్మయ్యని శాలువాతో సన్మానం

- బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున వేములవాడలో తెలంగాణ పంచాయతీ రాజ్ రాష్ట్ర డైరెక్టర్ గుమ్మడి సమ్మయ్యని శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్, రాష్ట్ర నాయకులు వాసం మల్లేశం యాదవ్ నక్క కొమురయ్య ఊరడి లింగయ్య, గడ్డి మల్లేశం తదితరులు బిసి నాయకులు పాల్గొన్నారు.



# నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం పరిధిలోని వట్టేంల గ్రామాల్లో కొలువు తీరిన నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ రంగు వెంకటేష్ వార్డు సభ్యుల పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు ఇచట ఉప సర్పంచ్ ఎంరెడ్డి కొండల్ రెడ్డి 3వ వార్డు సభ్యులు ఎగుర్ల కుమార్ మరియు పాలకవర్గ ప్రమాణస్వీకారలు చేసిన వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని నూతన పాలక వర్గాన్ని కోరారు.





# ఎన్నికల్లో అక్రమాలు మాయ రమేష్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



మంచిర్యాల జిల్లా మందమర్రి వర్తక వ్యాపార సంఘం అధ్వర్యంలో శనివారం జరిగిన ఎన్నికల్లో అక్రమాలు, అవినీతి జరిగిందని మాయ రమేష్ ఆరోపించారు. ఎన్నికలకు ఒకరోజు ముందు ఓటర్ జాబితాలో మార్పులు చేయడం, నిర్ణీత గడువు తర్వాత కొత్త ఓట్లు చేర్చుడం, విరుద్ధంగా ఓటు హక్కు కల్పించడం జరిగిందని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకున్న వారి పై పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయడంతో పాటుగా ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోర్టును ఆశ్రయిస్తున్నారు.

# దావల్ మాల్కపల్లి సర్పంచ్‌గా దీవెనపురం ప్రమాణ స్వీకారం

**నీలగిరివార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని దావల్ మాల్కపల్లి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం ఘనంగా బాధ్యతలు స్వీకరించింది. గ్రామ సర్పంచ్‌గా దీవెన పురం ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గ సభ్యులు:సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులుగా ఎన్నికైన ఈ క్రింది వారు బాధ్యతలు చేపట్టారు: -దీవెన పురం (సర్పంచ్)-హరి ప్రసాద్-పట్టేమ్ నారాయణ-బండమీది సాయి బాబు- కొక్కుల పరువయ్య-నాకోటి లక్ష్మి-పురం రత్నమ్మఈ సందర్భంగా నూతన సర్పంచ్ దీవెన పురం మాట్లాడుతూ.. దాల్ మాల్కపల్లి గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వార్డు సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ అభినందన కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



# రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా అమర్జహ బేగ్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలి గా తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం కాపవరం గ్రామానికి చెందిన అమర్జహ బేగ్ మహమ్మద్ ఎన్నిక య్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతానని మహిళా హక్కుల కోసం పని చేస్తానని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అమర్జహ బేగ్ మహ మ్మద్ ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలి గా నియమించిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబ. ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల కి, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేయ కి, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి అమర్జహ బేగ్ మహమ్మద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీ సాయి బాలాజీ స్కూల్లో ప్రత్యేక కార్యక్రమాలు

**మార్కాపురం డిసెంబర్ 22 నీలగిరి వార్త ప్రతినిధి.**

మార్కాపురం శ్రీ సాయి బాలాజీ పాఠశాల నందు సోమవారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి పాఠశాల డైరెక్టర్ పి ప్రకాష్ రావు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీని వాస రామానుజన్ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి గణిత ఉపాధ్యాయ బృందం చాలా చక్కగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మాథ్స్ బ జార్ పేరు మీదుగా పిల్లలకు గణితంలో పట్టు వచ్చే విధముగా వివిధ రకాల వస్తు వులను ఎలా కొనుగోలు చేయాలి, ఎలా విక్ర యించాలి అనే వాటిపై పూర్తి అవగా హన కల్పించారు మాథ్స్ పార్కు పేరు మీదుగా వివిధ రకాల గణిత నమూనాలు విద్యార్థుల చేత చేయించారు. ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు మాథ్స్ బ్రెయిన్ బూస్టర్ పేరు మీద టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జాతీయ గణిత దినో త్సవం గురించి విద్యార్థులకు వివరిస్తూ. భారత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామా నుజన్ 125వ జయంతిని పురస్కరించు కుని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న భారత దేశంలో జాతీయ గణిత దినోత్సవం జరుపుకోవాలని 2011లో అప్పటి ప్రధా నమంత్రి మన్మోహన్ సింగ్ ప్రకటిం చారు. అప్పటినుండి మన భారతదేశంలో అన్ని పాఠశాలలు మరియు విశ్వవిద్యా లయాల్లో రామానుజన్ జయంతిని జాతీ య గణిత దినోత్సవం జరుపు తున్నారు. రామానుజన్ గొప్ప గణిత శాస్త్రజ్ఞుడు అని చెప్పారు. విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, బహుమతులు





ఇచ్చి ఈ కార్యక్రమాన్ని ఇన్చార్జిలు సుభా షిని, శాంతి ముగింపు పలికారు.

# ఘనంగా గణితంత దినోత్సవ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి లోని అక్షర సిద్ధి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవం ను నిర్వహించారు. ఈ సంధర్బంగా ప్రధానోపాధ్యాయులు గణిత శాస్త్ర మెలుకువలు గురించి ప్రధానోపాధ్యాయులు అడ్డాల డేవిడ్ రాజు వివరించారు. విద్యార్థులు అనేక గణిత కృత్యాలు తయారు చేసి వివరించారు. అనంతరం విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుమతులు ప్రధానం చేశారు.




# డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎంపీపీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండల పరిషత్ నిధులతో పెద్దేవం గ్రామ ఓసి ఏరియాలో నాలుగు లక్షల రూపాయలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను తాళ్లపూడి ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గెడ్డం విజయ భాస్కర్ రావు సిర్రా గంగరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిరోజూ ఇసుక మొరంకు అనుమతి ఇవ్వాలని ఎమ్మార్వో కు వినతిపత్రం

## - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఎమ్మార్వోకి ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఇసుక మొరం కు అనుమతి ఇవ్వాలని, గత 20 సంవత్సరాలు గా ఎడ్ల బండ్ల పై ఇసుక జారవేస్తూ జీవనం సాగిస్తున్న వారికి సైతం అనుమతులు ఇవ్వాలని, ఇసుక మొరం రోజు అనుమతులు లేక పోవడం తో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గృహ యాజమాన్యం అధిక ధరలతో ఆర్థిక భారం పెరుగుతోందని, భవన నిర్మాణ కార్మికులకు సైతం పని దొరకడం లేదని అన్ని రంగాల కార్మికులకు న్యాయం చేకూరేలా ప్రతిరోజూ అనుమతి ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ. వేణు, జిల్లా ఏఐటీయూసీ నాయకురాలు కే వి అనసూర్య పిల్లి. నర్సయ్య, అన్నారపు. నాగభూషణం, కొండ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ఆశ్రయ ఫౌండేషన్ కు లక్ష ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి కొవ్వూరు ఆశ్రయ ఫౌండేషన్లోని క్యాన్సర్ బాధితులసహాయార్థం తాళ్లపూడి మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థులు, యాజమాన్యం రూ. లక్ష ఐదు వేలు రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొవ్వూరు ఆశ్రయ ఫౌండేషన్నిర్వాహకులు విజయకుమార్, పల్లవికునగదు అందజేశారు. కరస్పాండెంట్ వి.వి.అనీష్ మాట్లాడుతూ బాల్య దశ నుంచే విద్యార్థులలో ఇతరులకు సహాయం చేయడం అలవాటు చేయడం చాలా మంచిదని తెలిపారు.2025-2026 పదవ తరగతి విద్యార్థులు ప్రతేక్య సహకారం అందించారు. ఆశ్రయ ఫౌండేషన్ వారు విద్యార్థులకు సర్టిఫికెట్ అందచేశారు. ఈ కార్యక్రమములో మల్లిన ప్రవీణ్ కుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# జాతీయ గణిత దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి పైడిమెట్ట, మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల పైడిమెట్ట నందు సోమ వారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.ప్రధానోపాధ్యాయుడు దుర్గారావు జాతీయ గణిత దినోత్సవం గురించి విద్యార్థులకు వివరిస్తూ.....భారత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ 125వ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న భారత దేశంలో జాతీయ గణిత దినోత్సవం జరుపుకోవాలని 2011లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రకటించారు. అప్పటినుండి మన భారతదేశంలో అన్ని పాఠశాలలు మరియు విశ్వవిద్యాలయాల్లో రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవం జరుపుతున్నారు. రామానుజన్ గొప్ప గణిత శాస్త్రజ్ఞుడు అని చెప్పారు. విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సహో పాధ్యాయుడు ధర్మాన రాము, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి పెద్దేవం గ్రామంలో 1వ వార్డు లో బెతేలు చర్చి వారు నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో బట్టు సుబ్బారావు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప సర్పంచ్ తోట రామకృష్ణ. ఈ సందర్భంగా చర్చ్ వారు తోట రామకృష్ణ కి చిరు సత్కారంఅందించారు. తోట రామకృష్ణ మాట్లాడుతూ , ప్రేమ,,శాంతి సమానత్వం, పెంపొందించడమే, నిజమైన ప్రేమని, అటువంటి యేసు ప్రేమను ప్రతి ఒక్కరూ పొందాలని , తెలుపుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

